అమృతాంజనము
నొప్పులు
వాపులు
దివ్యామృతము

ఆంధ్రపత్రిక

స్థాపితం : 1929
తంతి : "ARYANIVAS" | ఫోన్ : 23136
గొప్ప బాకాహార భవనం.
అనుభవజ్ఞ వంటవారు
ఆర్యనివాస్ (రిజిస్టర్)
కల్పాదేవి, బొంబాయి - 2.

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 111 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 21-7-1958 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

అధికారవ్యామోహం పరస్పర నేరారోపణలు వాంఛనీయం కాదు

అధిపతుల సమావేశం తక్షణమే జరగాలని రష్యా ప్రతిపాదన

శ్రీ నెహ్రూ, హామర్‌షెల్డ్ కూడా పాల్గొనాలి: యుద్ధనివారణకు సోవియట్ సూచన

పశ్చిమాసియా పరిస్థితి

నెహ్రూతో సోవియెట్ ప్రతినిధి చర్చ

న్యూఢిల్లీ, జూలై 19: పశ్చిమాసియాలో ఏర్పడిన విషయ పరిస్థితి నేపథ్యంలో ఇక్కడి సోవియెట్ రాయబారి [illegible] శ్రీ తిజికోయెవ్ ఈరోజు ప్రధాని శ్రీ నెహ్రూతో కలుసుకొని చర్చించారు.

న్యూఢిల్లీలోని బ్రిటిషు హైకమిషనర్ మాల్కమ్ మాక్డొనాల్డ్, అమెరికా రాయబారి శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ [illegible] ప్రభుత్వ విదేశాంగ వ్యవహార కార్యదర్శి శ్రీ ఎస్. దత్తును [illegible] బ్రిటన్ దు[illegible]

[illegible] సమావేశపు విజ్ఞప్తి

[illegible], జూలై 19: పశ్చిమాసియా సంక్షుభితులను పరిశీలించే నిమిత్తం [illegible] పిలుపునకు వెంటనే సమావేశపరచవలసిన కార్యనిర్వాహక సభలోని కమ్యూనిస్టుల్లో ఒకరైన శ్రీ ఖ్రుశ్చేవ్‌నుప్తా ఈ వేళ విజ్ఞప్తి చేశారు.

అమెరికా బ్రిటన్‌ల సైన్యాలు పశ్చిమాసియాలో జోక్యం చేసుకోవడం [illegible] ప్రపంచ దేశాల స్వాతంత్ర్యానికి ప్రమాదకరంగా భంగం కలిగే [illegible] ఏర్పడినదని శ్రీ ఖ్రుశ్చేవ్ తెలిపారు.

"మనదేశం భద్రతకు వ్యతిరేకమైన [illegible] భవిష్యత్తుకే సంబంధించిన ఈ సమస్యలను మన పార్లమెంటు [illegible] పరిశీలించడం అవసరం"నని శ్రీ ఖ్రుశ్చేవ్ సూచించారు.

బెయిరూట్ మీదుగా భారత విమానాల రాకపోకలు

బొంబాయి, జూలై 19: ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన విమానాలు ఎప్పటివలె బెయిరూట్, కైరో నగరాల మీదుగా రాకపోకలు సాగిస్తున్నవని ఆ సంస్థ నేడు ప్రకటించినది.

కరాచి, జూలై 19: మళ్ళీ పాకిస్తాన్‌లో ఎన్నికలు 1959 ఫిబ్రవరి దాకా జరుగవు అనడ్డాయి.

ప్రధానమంత్రి మలిక్ ఫిరోజ్ ఖాన్ ఇవాళ ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో, ఈ నిర్ణయం జరిగింది.

రష్యాకు ఖండాంతరవేధులు ఉన్నాయని అమెరికాకు మరోమారు హెచ్చరిక

మాస్కో, జూలై 19: ఇప్పుడిప్పుడే ప్రారంభం కాబోతున్న సైనిక సంఘర్షణను నివారించడానికి వచ్చే మంగళవారంనాడు జెనీవాలో అధిపతుల సమావేశం జరగాలని నేడు రష్యా కోరింది. ఈ సమావేశంలో అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు, భారతదేశ అధిపతులు, సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ పాల్గొనాలని కూడా సోవియట్ రష్యా సూచించింది.

లెబనాన్, జోర్డాన్‌లలో అమెరికా, బ్రిటన్ సైన్యాల ప్రవేశం ప్రపంచాన్ని అత్యంత ప్రమాదపరిస్థితికి తీసుకువస్తోందని హెచ్చరిస్తూ, రష్యాకు ఖండాంతర వేధులు ఉన్నాయన్న విషయాన్ని పాశ్చాత్యరాజ్యాలకు మరోమారు గుర్తుచేసింది.

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, ఫ్రెంచి ప్రధాని డీగాలీ, భారతప్రధాని శ్రీ నెహ్రూ, సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌కు సోవియట్ ప్రధాని శ్రీ ఖ్రుశ్చేవ్ వ్రాసిన లేఖలలో పేర్కొన్నారు. పశ్చిమాసియాలోని సంఘర్షణను తక్షణమే నివారించాలనీ, పొరపాటుగా తీసికొని ఎలాంటి దుర్బలమైన ప్రపంచయుద్ధం వచ్చే పరిస్థితి ఏర్పడిందనీ శ్రీ ఖ్రుశ్చేవ్ తెలిపారు.

ఖండాంతరవేధులతో సహా అన్ని రకాల క్షేపణాస్త్రాలూ రష్యాకు ఉన్నాయని అమెరికాను శ్రీ ఖ్రుశ్చేవ్ హెచ్చరించారు. "అమెరికాకు అణు, ఉదజని బాంబులు ఉన్నాయని మాకు తెలుసు; మీకు నౌకా, వైమానిక దళాలున్నాయని కూడా మాకు తెలుసు. ఐతే రష్యాకు కూడా అణు, ఉదజని బాంబులు, నౌకా, వైమానిక దళాలు, ఖండాంతరవేధులతో సహా అన్నిరకాల క్షేపణాస్త్రాలు ఉన్నాయని మీకు తెలుసు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితిని మరింత ప్రజ్వలింపకుండా చేయడం తెలివైనదని అని మేం భావిస్తున్నాం." అని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు వ్రాసిన లేఖలో శ్రీ ఖ్రుశ్చేవ్ పేర్కొన్నారు.

'సమావేశం ఎక్కడైనా జరగవచ్చు'

"ఇప్పుడు మనం అత్యంత విలువైన ఘడియలలో ఉన్నాం; ఇక ఒక్క నిమిషంకూడా వేచిఉండేందుకు అవ

(రెండవ పేజీ చూడుడు)

కాంగ్రెసువాదులకు శ్రీ మొరార్జీ విజ్ఞప్తి

పరస్పర విమర్శల ధోరణి హానికరమని సలహా

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 20: కాంగ్రెసువాదులలో అధికారవ్యామోహదృష్టినీ, పరస్పర నేరారోపణలధోరణినీ, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ఇవాళ ఇక్కడ విమర్శించారు. దేశభక్తిప్రపూరితులై, విభేదాలను విస్మరించి కృషిచేయవలసినదిగా విజ్ఞప్తిచేశారు. తమనుసమర్థించేవారిని మాత్రమేకాక, తమను నిరసించేవారి హృదయాలనుకూడా చూరగొనవలసిన బాధ్యత అధికారంలోఉన్నవారిపై కలదని శ్రీ మొరార్జీ అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులూ, కార్యదర్శుల సమావేశంలో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు. సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఇతర మంత్రులూ, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డికూడా వచ్చారు.

శ్రీ మొరార్జీకి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వాగతం చెప్పారు.

కాంగ్రెసువాదులు, కనీసం కాంగ్రెసు కార్యకర్తలయినా త్వరగా హిందీ నేర్చుకోడానికి యత్నించాలనీ, లేకపోతే ఇతరులకు వారు ఆదర్శంగా ఉండలేరనీ శ్రీ మొరార్జీ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ కాంగ్రెసు కార్యకర్తలందరినీ కలుసుకోడానికి వీలైన సమయంలో ఇక్కడికి రావలిసిందుకు శ్రీ మొరార్జీ సంతోషం వ్యక్తంచేశారు. ఇంకా ఇట్లా అన్నారు: "జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులూ, కార్యదర్శులూ, కార్యకర్తలూ, రాష్ట్రంలో నిస్వార్థశీల కార్యకర్తలయి ఉంటారు. లేదా అయిఉండాలి. ప్రతివారూ కాంగ్రెసు సంఘాల కార్యవర్గాలలో ఉండాలంటే పాధ్యం కాదు. కాంగ్రెసు సంఘాల కార్యవర్గాల పద్దులు ఇతరులపట్ల వ్యవహరించే తీరుతెన్నులపై కాంగ్రెసు భవితవ్యం ఆధారపడి ఉంటుంది కనుక కాంగ్రెసు సంస్థ భవితవ్యమంతా వారిమీదనే ఆధారపడి ఉంటుంది."

ఎవరినీ నెపమెన్నడంలేదు

ఎవరినీ నెపమెన్నడం తన ఉద్దేశం కాదనీ, అభిప్రాయ భేదాలను వివరంగా పరిశీలించి పరిష్కారమార్గాలను రూపొందించడానికి యత్నించడమే తన ఉద్దేశమనీ శ్రీ మొరార్జీ వివరించారు. అసలు అభిప్రాయభేదాలనే మేటిలో గుర్తించిరే కానీ, వాటిని పరిష్కరించే మార్గాలను కనిపెట్టడం పాధ్యం కాదన్నారు. పార్వజనీనకంగా, లోతుగా తాను ఏదో చెపితే, ఫలితాలవారిని దృష్టిలో పెటుకుని తాను అమాటలు చెప్పినట్టు ఎవరూ భావించరాదన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు: "ఈ రాష్ట్రంలోనే కాదు. ఇతర రాష్ట్రాలలోకూడా తీగాదాలు ఉన్నవి. అసలు మన దేశస్వభావంలోనే అటువంటి పరిస్థితి ఉన్నది. మనందరికీ వ్యక్తిత్వం ఎక్కువ.

(2 వ పేజీ చూడుడు)

'ఆంగ్లంస్థానే హిందీనిలిస్తే దేశంచిన్నాభిన్నంకాకతప్పదు'

ఫైసల్, నూరీలకు పట్టినగతి

హుస్సేన్‌కు తప్పదని బాగ్దాద్ రేడియో

బీరూట్, జూలై 20: ఇరాక్ రాజు ఫైసల్‌కు పట్టినగతే జోర్డాన్ రాజు హుస్సేన్‌కుకూడా పడుతుందని బాగ్దాద్ రేడియో హుస్సేన్‌కు హెచ్చరించింది.

"మీరు ఎక్కడున్నా సరే, ఫైసల్ అబుల్ ఇలా, నూరీలకు పట్టినగతి మీకు పట్టడం తప్పదు. మీ తాతను (అబ్దుల్లా రాజు — ఈయనను హత్య చేశారు) గుర్తుంచుకోండి" అని ఈ రేడియో ప్రకటించింది.

అధికారభాషాగోష్ఠిలో శ్రీ రాజగోపాలాచారి హెచ్చరిక

హైద్రాబాద్ సభ వివరాలు

హైద్రాబాద్, జూలై 19: ఆంగ్లానికి స్వస్తి చెప్పటం అంటూ జరిగితే ఐక్యత పటాపంచలై దేశం ఛిన్నాభిన్నం కాకతప్పదు.

'ఆంగ్లంస్థానే హిందీని అధికారభాషగా ప్రవేశపెట్టటం దేశాన్ని మొగలాయిపాలకుల కాలానికి తీసుకొనిపోవటమే' అని శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి హెచ్చరించారు.

భారత అధికారభాష సమస్యపై యిక్కడ ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ రాజగోపాలాచారి యింకా యీ విధంగా తెలిపారు: 'మొగలాయీ చక్రవర్తుల కాలంలో ఒకప్రాంతంలో ఏమి జరుగుతున్నదీ, మరో ప్రాంతంవారికి తెలిసేది కాదు. పరిపాలన దృష్ట్యా వేరువేరు రాష్ట్రాలమధ్య ఏవిధమైన ఐక్యతగానీ, సంపర్కంగానీ లేదు. బ్రిటిష్‌వారిహయాములోనే యీ ఐక్యత సిద్ధించింది. ఇది అనుకోకుండా, విచిత్రంగా జరిగినదేనంటారు. అన్ని రాష్ట్రాల్లోను పరిపాలనా వ్యవహారాలు ఆంగ్లంలోనే జరగాలని కట్టడి చేయటంద్వారా, బ్రిటిష్‌వారు వివిధరాష్ట్రాలను సమన్వయం చేశారు. ఇట్లా చేయాలని వారెన్నడూ అనుకోనుగూడా లేదు. పైగా యీ ఏకీకరణ వారి అభీష్టానికి విరుద్ధంకూడా. బ్రిటిష్‌వారు వెళ్ళిపోయినతరువాతగూడా వారు ఘటింపజేసిన సమైక్యతఅట్లాగే నిలిచిపోయింది.

ఆంగ్లభాషను యిట్లాగే ఉంచటం తెలివైనపని. అవిధంగా ఉంచినంతమాత్రంచేత ప్రజలు ఆంగ్లాన్ని అధికారభాషగా మరిచేరు. ఈ భాషను ఉంచటం వల్ల, అందులోని శాస్త్రీయ, సాంకేతిక మరియు తరరీతుల సాహిత్యాన్ని ఆకళింపు చేసుకోగలగటం ద్వారా ప్రజలు ప్రయోజనం పొందుతారు. బ్రిటిష్ వారి మూడి కి మనం గూడా ఆంగ్లాన్నే మాట్లాడుతాము కాబట్టి, భారతదేశాన్ని బ్రిటన్‌తో చేర్చుమని మనము కోరబోవటం లేదు.

ఇంకా మనము ఆంగ్లేయులను పొమ్మన వచ్చును. అంతేకాని ఎంతో శ్రమపడి సాధించిన ఆంగ విజ్ఞానాన్ని త్రోసివేయలేము. ఈ భాషను నేర్చుకోటానికి 150 సంవత్సరాలు మనము దీనితో పని చేశామన్న సంగతి విస్మరింపరాదు.

దేశంలోని చాలా ప్రాంతాల్లో ఆంగ్లంకంటే హిందీయే త్రోతిగా ఉంటుంది. కాబట్టి అధికారభాషగా హిందీని బలవంతంగా ప్రవేశపెడితే మంటే ప్రతిఘటన వస్తున్నది.

నెహ్రూలో మార్పుందా?

ఆంగ్లం అంటే శ్రీ నెహ్రూకు యిప్పుడున్న ప్రతికూలభావంపోతుంది. పొదనుకోవటానికి అవకాశంలేదు. శ్రీ నెహ్రూకు శాకంటేకూడా ఆవేశం ఎక్కువ. బ్రిటిష్ వారిని ద్వేషించటంలో శాకంటె ఆయనే ఘనుడు. అయితే దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత, భారతదేశం, కామన్వెల్త్‌లోనే ఉంటుందని ప్రకటించి, ఆశ్చర్యంగా వ్యవహరించాడు. ఇది ఎవరూ ఊహించలేని విషయం. ఇంతకంటె విచిత్రమైన పని మరొకటి ఉండదు. శ్రీ నెహ్రూ నిర్ణయాన్ని గురించి పర్సిలకు చెప్పినప్పుడు ఆయన ఆనందంతో కన్నీరు మున్నీరైనారు.

హిందీని రుద్దాలని ఏ కోశంలోనూ లేదు. ఆయన హృదయం జయిస్తుందనే ఆశిస్తున్నాను. అంతవరకు మనం వేచి ఉందాము. అయితే ఆయన హృదయం అంతరేఖగా జయించటం కష్టం. ఆయన ముఖ్యంగా ప్రజాస్వామ్యవాది కావటమే దీనికి కారణము. బలవంతంగా హిందీని అధికారభాష చేయటం న్యాయం కానిని ప్రజలు ఆయనకు తెలియజెప్పాలి. అట్లా చెప్పటానికి నేను కృషి చేస్తున్నాను.

(2 వ పేజీ చూడుడు)

అరబ్ రిపబ్లిక్ ఇరాక్‌ల సమష్టిరక్షణ ఒప్పందం

దురాక్రమణ సహించబోమని పాశ్చాత్యులకు నాసర్ హెచ్చరిక

కైరో, జూలై 19: ఏదైనా దురాక్రమణ సంభవిస్తే కలసికట్టుగా ఎదుర్కొనడానికి, ఇరాక్, సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లు సమష్టిరక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకొన్నాయి.

ఇరాక్ నూతనప్రభుత్వం ఉపప్రధానమంత్రి కర్నల్ అబ్దుల్ సలాం ఆరిఫ్ ఇవాళ డమాస్కస్‌సభలో ఈ సంగతి వెల్లడించారు. ఇరాక్ రక్షణకు అరబ్ జాతీయతరక్షణకు, అవసరమైన ఆయుధాలు సమస్తం, అరబ్ రిపబ్లిక్ ఇస్తుందని, ఇదే సభలో అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ హామీ ఇచ్చారు.

సామ్రాజ్యవాదుల శకం, దేశద్రోహుల రోజులు గతించాయని, పశ్చిమాసియాలో యుద్ధం సంభవిస్తే, సామ్రాజ్యవాదులు తమ ప్రయోజనాలను కాపాడుకోజాలరని నాసర్ హెచ్చరించారు.

ఇరాక్ ఉపప్రధాని కర్నల్ ఆరిఫ్ మరికొందరు ఇరాక్ మంత్రులను వెంటబెట్టుకొని అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ సూచనలనుకొని నేందుకు డమస్కస్ వచ్చారు. ఆరిఫ్, నాసర్ ఆ ఉభయులు డమస్కస్ బహిరంగసభలో ప్రసంగించారు.

అరబ్ రిపబ్లిక్, ఇరాక్‌లు "పూర్వం చేసుకొన్న ఒప్పందాలకు పంథి ఓడుబడికలకు కట్టుబడి ఉండటానికి, ముఖ్యంగా అరబ్ లీగ్ ప్రణాళిక, అరబ్ రాజ్యం సమష్టి రక్షణ ఓడుబడికల ప్రకారం నడుచుకోవడానికి, అంగీకరించాయని ఇరాక్ ఉపప్రధాని ప్రకటించారు.

అడుపాదడపా ప్రజల హర్షధ్వానాల వల్ల తాయన ప్రసంగంలో కొంతకొంత వినిపించలేదు.

తమ రెండు దేశాలపైగాని, లేదా రెంటిలో ఏ ఒక దేశంపైనైనాగాని, దురాక్రమణ జరిగితే, ఒక దేశంగా కలసి ఎదుర్కొనడానికి, అరబ్ రిపబ్లిక్ ఇరాక్ ప్రతినిధుల మధ్య డమస్కస్‌లో ఒప్పందం కుదిరిందని ఆరిఫ్ వెల్లడించారు. అరబ్ ఐకమత్యంతో ఇరాక్ ఇప్పుడు అంతర్బాగమైందని, ఇరాక్ విప్లవం సంపూర్ణంగా ఫలించిందని చెప్పారు.

"సంయుక్త అరబ్ రిపబ్లిక్ విప్లవం వంటిదే మాదికూడా. మా ఉద్యమాలు ఆశయాలు, ఆశించిన ప్రయోజనాలు ఒక్కటే."

ఇరాక్ మూడు ఒక్క ఇరాక్ కేగాదు, ప్రపంచంలో సమస్త దేశాలకూ, ప్రపంచ శాంతికీ వినియోగపడుతుందని శ్రీ ఆరిఫ్ అన్నారు.

ప్రపంచయుద్ధ ప్రమాదం

ఒక్క పశ్చిమాసియాపైనే గాదు, ప్రపంచ మంతటా యుద్ధమేఘాలు క్రమ్ముతున్నాయని, దురాక్రమణ ద్వారా పాశ్చాత్య సామ్రాజ్యవాదులు తమ ప్రయోజనాలు సాధించుకోలేరని నాసర్ హెచ్చరించారు.

"ఏమైనాసరే మన దేశాన్ని, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను రక్షించి తీరతాం. ఒంట్లో ఆఖరు నెత్తురుబొట్టు ఉడిగేదాకా పోరాడతాం.

"ఇలా సర్వసన్నద్ధమై ఉంటూనే, శాంతి సంరక్షణకోసం మనం చేయగలిగినంతా చేస్తాం."

"అమెరికాను నేనిలా అడుగుతున్నాను. ఇరాక్ అంటే మీ కింత పగ ఎందుకు? ప్రపంచ ప్రజల శ్రేయస్సుకు హాని కలుగకుండా కాపాడతామని ఇరాక్ ప్రజలు, నూరెగోట్టాలను, సరఫరా మార్గాలను కాపాడతామని అరబ్ రిపబ్లిక్ తరఫున మేమూ హామీ ఇచ్చిన తరవాతకూడా పశ్చిమాసియాలో యుద్ధం తెచ్చిపెడితే, దురాక్రమణద్వారా పాశ్చాత్య సామ్రాజ్యవాదులు, తమ ప్రయోజనాలను దక్కించుకో

(3 వ పేజీ చూడుడు)

అంగ్లో అమెరికన్ సైనిక స్థావరంగా మార్పు

లెబనాన్ నాయకుల ఆందోళన: ఐక్కు, హామర్‌షెల్డ్‌కు విజ్ఞప్తి

బెయిరూట్, జూలై 19: లెబనాన్ ప్రభుత్వ ఆహ్వానం పురస్కరించుకొని అమెరికన్ సైన్యాలు లెబనాన్‌లో ప్రవేశించినవని, లెబనాన్ ప్రభుత్వం కోరిన మరునిమిషంలో దేశంవిడిచి పోగలనని అమెరికా చెబుతున్నది. అయినప్పటికీ పశ్చిమాసియాలో పశ్చిమదేశాల ఆధిపత్యాలు ప్రాబల్యం కాపాడడానికి లెబనాన్‌ను "అంగ్లో-అమెరికన్ సైనికస్థావరంగా మార్చుచేస్తున్నా"రనే భయాన్ని ప్రముఖ లెబనీసు నాయకులు వెలిబుచ్చారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌కు, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హామర్‌షెల్డ్‌కు తంతిద్వారా పంపిన సందేశాలలో లెబనీసు నాయకులు ఇలా తెలియపరిచారు: "ఆయా దేశాలలో లెబనాన్‌కు ఏలాంటి సంబంధాలు ఉన్నప్పటికీ ఏదేశంకూడా లెబనాన్‌ను తన సైనికస్థావరంగా ఉపయోగించడానికి వీలులేదు.

"విదేశాల బలాలను లెబనాన్‌నుంచి ఉపసంహరించాలని, లెబనాన్ ప్రజలే తమ సమస్యలను పరిష్కరించుకొనడానికి అది అవకాశం ఇవ్వాలి."దని వారు విజ్ఞప్తిచేశారు. ఈ సందేశంపై సంతకంచేసిన నాయకులలో శ్రీ హెన్రీ ఫారాన్, శ్రీ ఛార్లెస్ హెలూ ఉన్నారు అధ్యక్షుపదవికి అభ్యర్థిగా ఎన్నికయ్యే అవకాశం ఉన్న నాయకులు వారు.

ఏ పక్షానికి చెందని ముగురు పార్లమెంటు సభ్యులు సంయుక్తంగా లెబనాన్ ప్రజలకు ఇలా విజ్ఞప్తిచేశారు: "లెబనాన్ ప్రజలు అందరు ఏకమై విదేశాల సైన్యాలు దేశంనుంచి వెంటనే వైదొలగేటట్లు చేసే ఏకైక లక్ష్యసాధనకు కృషి చేయాలి."

ప్రస్తుతం లెబనాన్‌లో జాబితా 8,000 మంది అమెరికన్ సైనికులు ఉన్నారు. ఇంకా మరికొంత మంది రానున్నారు. ఇది లెబనాన్ ప్రభుత్వ సైన్యాలకు మించినబలం.

లెబనాన్‌లోని అమెరికనుల ప్రాణరక్షణ లక్ష్యమని అమెరికా మొదట్లో వివరించినది. ఇప్పుడు దేశంలోఉన్న ప్రతి అమెరికన్ పౌరునికి రక్షణగా నలుగురు అమెరికన్ సైనికులు ఉన్నారు.

ఇంతటి బ్రహ్మాండమైన సైన్యం పంపిన కారణంచేతనే "అమెరికా లక్ష్యం ఏమి"టని పలువురు లెబనీసు నాయకులు ప్రశ్నిస్తూ ఉన్నారు. ఈ దేశం క్రమంగా "అంగ్లో-అమెరికన్ సైనికస్థావరంగా మార్చుచెందుతున్న"దని వారు విశ్వసించడానికి కూడా ఇదే కారణం.

టర్కీకి విమాన సైనిక దళం

టెక్సాస్‌లోని 19 వ విమానసైనిక దళం దక్షిణటర్కీలో అడానాలోని స్థావరం చేయబోతున్నదని, ఇది అణ్వస్త్రాలుకలిగిన విమానసైనిక దళమని నేడు ఇక్కడ అధికారికత్వాన్ని ప్రకటించారు. ఆ బలానికి అధిపతి మేజర్ జనరల్ హెన్రీ విన్సెల్లియో ఈ వేళ బెయిరూట్ వచ్చి, లెబనాన్‌లోని అమెరికన్ సైన్యాల అధిపతి అడ్మిరల్ హాలోవేతో చర్చించారు.

అమెరికన్ రవాణా విమానాలు ఈ వేళ బెయిరూట్ నుంచి అమ్మునిషన్ నూనె రవాణా ప్రారంభించినవి. అమెరికన్ విమానాలు తన భూభాగం మీదుగా ఎగిరి వెళ్ళడానికి సౌదీ అరేబియా అనుమతి నిరాకరించినకారణంచేత ఇక్కడినుంచి నూనె సరఫరాచేయవలసి వచ్చినది.

ఒక అమెరికన్ విమానంపై నిన్న ఎవరో తుపాకీకాల్పులు జరిపారు.

కరాచీ సముద్రతీర ప్రాంతంలోని అమెరికన్ నావికా సైనికులపై తుపాకీకాల్పులు జరిపినవి.

సోవియెట్ జెట్ ఫైటర్ విమానాలు

(2 వ పేజీ చూడుడు)

బ్రిటిష్ విమాన స్థావరంపై ఇరాక్ సేనల ముట్టడి

బాగ్దాద్ కూటమి ఆయుధాలు మందు సామాను స్వాధీనం

కైరో, జూలై 19: ఇరాక్‌లోని రాయల్ విమానదళం తాలూకు హబ్బానియా విమానస్థావరాన్ని ఇరాక్ సైన్యం ముట్టడించిందని ఈజిప్టియన్ వార్తాపత్రిక 'అల్ షాబ్' ఇవాళ ప్రకటించింది.

ఇరాక్ భూభాగంపై ఉన్న బాగ్దాద్ కూటమి, ఆయుధాలను మందుసుండు తదితర సామగ్రిని, ఇరాక్ సైన్యం స్వాధీనపరచుకొన్నట్లు, సోవియట్ వార్తాసంస్థ టాస్'పు బాగ్దాదీ నుంచి వార్తలు అందాయి.

హబ్బానియా విమానాశ్రయం ఇప్పుడు ఇరాక్ సైన్యం రక్షణలో ఉందని, ఇంత క్రితం కైరో నుంచి వార్త అందినట్లు టాస్ వెల్లడించింది.

బాగ్దాదుకుపడమరగా 45 మైళ్ళలో ఈ స్థావరం ఉంది. 800 మంది వైమానికులు, వీరి కుటుంబాలకు చెందిన మరో 800 మంది అక్కడ ఉంటున్నారు. క్రితం బుధవారం నుంచి, ఈ విమాన స్థావరం నుంచి, రాయల్ విమానదళానికి ఏ కబురూ అందలేదు.

బాగ్దాద్‌లోని బ్రిటిషు రాయబారి కార్యాలయాదో గి ఒకర్ని హబ్బానియాకు వెళ్ళనివ్వనలసిందిగా, ఇరాక్ ప్రభుత్వాన్ని బ్రిటన్ అర్థిస్తోంది.

భారతతో సామరస్యంగా జీవించాలనిపాక్ ఆకాంక్ష

ప్రధాని నెహ్రూకు నూన్ లేఖ

కరాచి, జూలై 19: ఇటీవల పంజాబ్ సరిహద్దున అమృతసర్ వద్ద జరిగిన కాల్పుల సంఘటన విషయమై, పాకిస్తాన్ ప్రధాన మంత్రి శ్రీ నూన్, భారత ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు లేఖ వ్రాస్తూ, ఇటువంటితగాదాలన్నింటిని అంతంచేసుకొని, భారతదేశంతో సామరస్యంగా జీవించాలని పాకిస్తాన్ కాంక్షిస్తోందని స్పష్టంచేశారు.

పంజాబ్ సరిహద్దు సంఘటన విషయం విచారించి, మాంట్‌గోమరీ డిప్యూటీ కమిషనర్ సమర్పించిన నివేదిక నకలును శ్రీ నూన్, నెహ్రూకు పంపినట్లు విశ్వసనీయమైన పాక్ వర్గాల ద్వారా తెలిసింది. జలంధర్, మాంట్‌గోమరీ డిప్యూటీ కమిషనర్లు ఇద్దరూ కలసి సంయుక్తంగా ఈ నివేదిక తయారుచేయలేకపోయినందుకు శ్రీ నూన్ విచారం వెలిబుచ్చారట. ఈ డిప్యూటీ కమిషనర్లు ఇద్దరూ కలసి, క్రితంనెల కాల్పుల సంఘటన జరిగిన చోటికివెళ్ళి స్వయంగా చూచారు. సంయుక్త నివేదిక తయారుచేయడానికి వారిపై సంతకంపెట్టడానికి, మాంట్‌గోమరీ డిప్యూటీ కమిషనర్ నిరాకరించాడు.

(3 వ పేజీ చూడుడు)

బాపట్లలో కబ్-మాస్టర్స్ శిక్షణా శిబిరం

బాపట్ల, జులై 17. ఇరవల ఈ పట్టణంలో శ్రీ సి.హెచ్. కె. సిద్ధాంతి ఆధ్వర్యాన ఆరు రోజులపాటు కబ్-మాస్టర్స్ శిక్షణా శిబిరం ఏర్పాటయింది.

శిబిరంలో విశాఖ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులకు శిక్షణ లభించింది. చివరి రోజున జిల్లా విద్యాశాఖాధికారి అంతిరంగిక నలహాదారుడు శ్రీ బి. చెంచయ్య అధ్యక్షతను పిడ్కోలు సభ జరిగింది. శ్రీ పి. కృష్ణమూర్తి ప్రారంభగీతం గానం చేశారు. శ్రీ కె. మాణిక్యరావు శిబిరాన్ని వివరించారు. పురపాలక సంఘోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్. రాధాకృష్ణ, పాఠశాలల సీనియర్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ శ్రీ డి. చెంచయ్య, ప్రముఖులు పంతుల కృష్ణమూర్తి, వి. రామశాస్త్రి, సి.హెచ్. కె. సిద్ధాంతి, సభాధ్యక్షులు, ఇలాంటి శిబిరాలవల్ల కలిగే ప్రయోజనాలను సభికులకు వివరించారు.

శ్రీ కె. మాణిక్యరావు వందన సమర్పణం చేశారు. స్వ. వి.

గ్రేడ్ మార్కుస్, పేటెంట్స్, డిపైన్సుకు ఆల్ ఇండియా గవర్నమెంటు రిజిస్ట్రేషన్ పొందుటకును, ప్రకటన వివరములలో అన్నింటికిని మమ్ము సంప్రదించండి. వివరములు ఉచితము. L. R. Swami, Royapettah, Madras-14.

గ్రామకరణముల భూమిశిస్తు నయా పైస జంత్రి
1, 2, 3 భాగములు
ఇందులో గ్రామ కరణములకు మిక్కిలి ఉపయోగపడు భూమిశిస్తులు లాండు శిస్తు, ఎడ్యుకేషన్ సెస్సు, ఫసిలీజాస్తి తీరువ జాస్తి, నీటి తీరువలు వర్షాధిక్యం వలన కలుగు కలావతిముజరాలు, వడ్డీ లెక్కలు సెలవరి జీతములు సెంట్లు ఎకరములకు నయా పైస లెక్కలతో తెలుపు-గొప్ప జంత్రి.
డెమ్మీ సైజు 200 పేజీలు వెల: రు. 4.00
బాలసరస్వతీ బుక్ డిపో,
పి. బి. నం. 8, కర్నూలు, మద్రాసు.

నర్సింగ్ కాలేజి
(1) బార్డు టీచింగ్ సిస్టర్సు-6, (2) పబ్లిక్ హెల్త్ అసిస్టెంట్-1, (3) రూరల్ వర్కుకు అసిస్టెంటు సిస్టర్ సూపర్ వైజర్-1, (4) న్యూఢిల్లీ, నర్సింగు కాలేజికి, ఎడ్వేజా మాంటోబాటన్ మెటర్నిటీ నర్సింగ్ క్లినిక్ నుండి ఒక నర్సింగ్ సిస్టర్ కావలెను. ఈ ఉద్యోగములు సెంట్రల్ గవర్నమెంట్ కాన్ III

తుంగభద్ర ఎగువ కాలవపట్ల ప్రణాళికల నిర్ణాయక సంఘం వైఖరి

రాయలసీమ ప్రజల అసంతృప్తి

['ఆంధ్ర పత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, జూలై 19: తుంగభద్ర ఎగువకాలవ మంజూరు సందర్భంలో ప్రణాళికల నిర్ణాయకసంఘం అవలంభిస్తున్న వైఖరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికీ, రాయలసీమ ప్రజలకూ చాలా ఆందోళన కలిగిస్తోంది; ప్రధాన నిర్మాణాలూ, కాలవ తవ్వకం పనులపట్ల సహకార మివ్వటంలో మైసూరు ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం కూడా ఆందోళన కలిగిస్తోంది.

తుంగభద్ర ప్రాజెక్టుకోసం రు. 50 కోట్లు వెచ్చించినా, ఖర్చుకు తగంతగా ఆయకట్టు అభివృద్ధి చెందలేదని ప్రణాళికల నిర్ణాయక సంఘం భావిస్తోంది. ఎగువ కాలవ పని ప్రారంభించే ముందు ప్రాజెక్టు కింద ఆయకట్టును అభివృద్ధి చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్, మైసూరు ప్రభుత్వాలకు ప్రణాళికల నిర్ణాయక సంఘం వ్రాసింది.

ఇతర అభివృద్ధి ప్రాజెక్టులతో పోల్చితే తుంగభద్ర ప్రాజెక్టు కింద అభివృద్ధి అయిన ఆయకట్టు చిమంత అసంతృప్తికరంగా లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తుంది. తుంగభద్ర దిగువ కాలవ కింద మొత్తం 48 వేల ఎకరాల మాగాణి ఆయకట్టు అభివృద్ధి కావలసి ఉండగా 37 వేల ఎకరాల ఆయకట్టు అభివృద్ధి అయినది. అంటే అభివృద్ధి కావలసిన ఆయకట్టులో నూటికి 70 ఎకరాలు సాగయినదన్నమాట. పోతే మొత్తం 1 లక్షా 70 వేల ఎకరాల మెట్ట ఆయకట్టు అభివృద్ధి చెందవలసి ఉండగా దాదాపు 80 వేల ఎకరాలు అభివృద్ధి అయినవి. అంటే నూటికి 25 ఎకరాలు సాగయినవన్నమాట. కిందటి రెండు సంవత్సరాలూ వరి పోయే వానలు కురిసినందున కాలవ నీళ్ళను రైతులు అంతగా వాడుకోలేదు. విలైనంత త్వరగా పూర్తి ఆయకట్టును సాగులోకి తీసుకువచ్చే యత్నాలు జరుగుతున్నవి.

తుంగభద్ర ప్రాజెక్టు ఎడమకాలవను గద్వాల, అలంపురం ప్రాంతాలకు విస్తరింపజేసే సందర్భంలో వివరాల సేకరణ విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం [illegible] ప్రస్తుతము శాశ్వతిక పద్ధతిమీద భర్తీ చేయబడుచున్నవి. పై ఎనిమిదిఉద్యోగములలో మూడు షెడ్యూల్డు కులములు/తెగలవారికి కేటాయింపబడినవి. అట్టి అభ్యర్థులు లభింపకున్న యీ ఖాళీలు రిజర్వుచేయబడనివిగా భావింపబడును.

యోగ్యతలు: (1) కి (i) సర్వింగులో II-వ తరగతి బి. ఎస్సి. (ఆనర్సు) డిగ్రీ కలిగి నర్సు అండ్ మిడ్‌వైఫ్‌గా రిజిస్టర్ అయియుండవలెను. లేక (ii) సర్వింగులో I-వ తరగతి బి. ఎస్సిడిగ్రీ పొంది, మిడ్‌వైఫ్ అండ్ నర్సుగా రిజిస్టరై, సర్వింగు స్కూలులో రెండు ఏండ్ల టీచింగ్ అనుభవము కలిగియుండవలెను. (iii) ఒక రికగ్నైజ్‌డ్ ఇన్‌స్టిట్యూషన్ నుండి నర్సు అండ్ మిడ్‌వైఫ్‌గా రిజిస్టరు అయి, సర్వింగ్ స్కూలులో మూడుయేండ్ల అనుభవము ఉండవలెను. సిస్టర్ ట్యూటర్స్ సర్టిఫికేట్ పున్న మంచిది. (2) సామాన్య అర్హతలు: మెట్రిక్యులేషన్‌పుతక్కువ పుండరాదు. నర్సింగ్ లేక సీనియర్ జనరల్ నర్సింగ్ సర్టిఫికేటు అండ్ హెల్త్ విజిటర్స్ సర్టిఫికేటు ఉండవలెను. నర్సుఅండ్‌మిడ్‌వైఫ్‌గా రిజిస్టర్ కావలెను. పబ్లిక్ హెల్త్ కార్యములలో అనుభవమున్న గమనింపబడును. (3) కి (i) సర్వింగులో II క్లాస్ బిఎస్‌సి (ఆనర్సు) డిగ్రీ నర్సు, మిడ్‌వైఫ్‌గాను హెల్త్ విజిటరుగాను రిజిస్టరు కావలెను లేక (ii) యే రికగ్నైజ్‌డ్ ఇన్‌సిట్యూషన్‌నుండి గాని సీనియర్ జనరల్ నర్సింగ్ సర్టిఫికేట్ పొంది, నర్సు, మిడ్‌వైఫ్ & హెల్త్ విజిటరుగా రిజిస్టరు అయియుండవలెను. మరియు పబ్లిక్ హెల్త్ కార్యములలో మూడు సంవత్సరముల అనుభవము. (4) కు, (i) సర్వింగులో II వ తరగతి బిఎస్‌సి (ఆనర్స్) డిగ్రీ,వుంటూ నర్సు అండ్ మిడ్‌వైఫ్‌గా రిజిస్టరు అయియుండవలెను. లేక సర్వింగులో I వ క్లాస్ బిఎస్‌సి డిగ్రీతో నర్సు అండ్ మిడ్‌వైఫ్‌గా రిజిస్టరు కావలెను. మరియు సర్వింగు స్కూలులో రెండు సంవత్సరముల టీచింగ్ అనుభవము కలిగియుండవలెను. జీతము: రు 150-7-185-8-225. (ఉద్యోగములో గాని, బోధనలో గాని అనుభవములేనివారికి వేతనము రు 100/-వంతున ప్రారంభము కావలెను.) అలవెన్సులు: భోజనము: వేతనము రు 50; యూనిఫారము-వేతనము రు 3.31 నయాపైసా; చాకలి: వేతనము రు 4.50 నయాపైసా కరువు బత్తెము-మామూలు లేటులో సగము, ఇతర వసతులు: అన్ని వసతులు గల నివాస వసతి-ఎలెక్ట్రిసిటీ, నీరు, యితర సర్వీసులు ఉచితము. వయస్సు: అభ్యర్థి సాధారణముగా 19/8 జనవరి 1 వ తేదీ నాటికి 35 సం॥లు పైబడి యుండకూడదు. షెడ్యూల్డు కులములు/తెగలవారికివయోపరిమితిలో కనీసము అయిదు సంవత్సరములు పొగింపబడును.

దరఖాస్తులు: ప్రిన్సిపాల్, కాలేజి ఆఫ్ నర్సింగ్, 12, జస్వంత్ సింగ్ రోడ్, న్యూఢిల్లీ, వారికి 1958 జూలై 25 తేదీలోగా చేరవలెను. DA-597(2)

హైద్రాబాద్ సభ వివరాలు

(1 వ పేజీ తరువాయి)

భారతదేశంలో నిజాం పాలనలో నూటికి 42 మంది హిందీ మాట్లాడుతారని హిందీ భాషావాదులు వాదిస్తారు. రెండు మూడు రాష్ట్రాల జనాభాను కలిపితే యీ 42 శాతం సరిపోతుంది. ఆంగ్లాన్ని నూటికి ఒక్కరుమాట్లాడినా యీ భాషను మాట్లాడేవారు దేశం అంతటా వున్నారు. కాబట్టి యీ ఒక్క శాతము, 42 శాతము అనేటెక్కలు తప్పవు.

నిరక్షరాస్యుల ఉద్యమం

తరువాత హిందీ ఉద్యమాన్ని ప్రస్తావించి, దేశాన్ని పరిపాలించటంలో నిరక్షరాస్యులు యీ ఉద్యమాన్ని లేవదీశారనీ, అంతేగాని చదువుకొన్నవారి ఉద్యమం ఎంతమాత్రం కాదనీ రాజాజీ అన్నారు. వారు సక్రమంగా పరిపాలిస్తే నాకేమీ అభ్యంతరంలేదు. కాని యీ చదువుకొన్నవారు నివారిపరంటి నాకు తెలుసు. వారితో పరిపాలన సాగించటం సాధ్యం కాదు.

"చదువుకొన్నవారు అయితేనే పరిపాలన సక్రమంగా నడుస్తుంది. అయితే నిరక్షరాస్యుల్లోగూడా ప్రతిభావంతులు ఉంటారు. ఆ విషయం నేను కాదనను. కాని సక్రమత్తు. ఆంగ్లాన్ని తోసిరాజంటే రాజకీయ ఐక్యత భిన్నాభిన్నం అవుతుంది. శ్రీ నెహ్రూ, పండితపంత్ ప్రభృతులు ఆంగ్లాన్ని విడిచిపెటరు.

"150 సంవత్సరాలనుంచి ఆంగ్లం యిక్కడ పాతుకొనిపోయింది. దీని ప్రాధాన్యాన్ని అంతా అంగీకరిస్తారు. భోషాభాషగా ఆంగ్లం ఒక్కటే తగి ఉన్నదని విశ్వవిద్యాలయాలు భావిస్తున్నాయి." అని రాజాజీ అన్నారు.

మిమ్మట మహాసభ అధ్యక్షుడు శ్రీ లక్ష్మణరాజు సుబ్బారావు ప్రసంగిస్తూ, ఆంగ్లంపట్ల నే హిందీని ప్రవేశపెట్టటం తిరోగమనమేగానీ పురోగమించటం కాదన్నారు.

భారత రాజ్యాంగాన్ని ఆంగ్లభాషలో ఆలోచించి, ఆంగ్లభాషలో రూపొందించి, ఆంగ్లభాషలో [illegible] ఆంగ్లభాషలో [illegible] యిన్ (కమాండోలు)ను పంపుతున్నదని లెబనాన్ ప్రభుత్వం నేటిరాత్రి ఆరోపించినది.

సిరియా దేశాంగశాఖ మంత్రి కర్నల్ అబ్దుల్ హమీద్ సిరాజ్ ఉత్తరులపై ఫెదాయీన్‌ను తిరిగిపుచ్చేస్తున్నారని లెబనాన్ ప్రభుత్వం ప్రకటించినది. ఇంతవరకు 60 మంది ఫెదాయీన్‌ను లెబనాన్‌కు పంపారట. ఇప్పుడు మరి 150 మందికి శిక్షణ గరపుతున్నారట.

బ్రిటిష్‌వారి ప్రస్తావం

లెబనాన్‌లో ఉన్న 2,500 మంది బ్రిటిష్ వారిలో 1,000 మంది అప్పుడే దేశం విడిచి వెళ్ళారని ఇక్కడి బ్రిటిష్ రాయబార కార్యాలయం ప్రతినిధి ఈ వేళ ప్రకటించారు.

దేశం విడిచి వెళ్ళమని అధికారత్యాగ బ్రిటిష్‌వారితో చెప్పలేదని ఆయన అన్నారు. ఇంకా మిగిలి ఉన్నవారిలో దాదాపు 1,000 మంది తితిమ్మా విదేశీయులందరు దేశం విడిచి వెళ్ళితే వారితోపాటు ఇతర ప్రాంతాలకు వెళ్లుతారట.

ఐక్ సందేశం

వాషింగ్టన్, జూలై 19: అమెరికా పౌనికులు క్షేమంతో లెబనాన్‌లో ప్రవేశించలేదని, లెబనాన్ ప్రజల స్వాతంత్ర్యం కాపాడడానికి వెళ్ళిన మిత్రులని లెబనాన్‌లో ఉన్న అమెరికన్ సైన్యాలకు పంపిన సందేశంలో అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఈ వేళ తెలియపరిచారు. "లెబనాన్ ప్రజల ఆహ్వానం పైనే మీరు ఆదేశానికివెళ్లా" రని కూడా ఆయన అన్నారు.

అమెరికాకు లెబనాన్ నాయకుల ఆక్షేపణ

(1 వ పేజీ తరువాయి)

12 నిన్న డమాస్కస్‌లో కనుపించిన పని అమెరికనులు చెప్పారు. ఈ వార్త ధృవపడలేదు.

శ్రీ కమల్ జంబాత్ నాయకత్వం క్రింద ఉన్న డ్రూజ్ తెగ యోధులు నిన్న బెయిరూట్ - డమాస్కస్ రహదారి వైపు పురోగమిస్తాయిజల్లా ఆక్రమించుకొన్నారు. ప్రభుత్వ సైన్యాలు ఆ ప్రాంతం విడిచి వెనుకకు మరలినవి.

ఇక్కడి సంయుక్త అరబ్ రిపబ్లిక్ రాయబారి శ్రీ అబ్దుల్ హమీద్ గాలిబ్‌ను దేశంనుంచి బహిష్కరించాలని లెబనాన్ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు బెయిరూట్ పత్రికలు ఈ వేళ ప్రకటించినవి. ఇంకా నిర్ణయమేమీ జరుగలేదని అధికారులు చెప్పారు.

లెబనాన్ అధ్యక్షుడు శ్రీ ఛామోన్ గత 24 గంటలలో టెలిఫోన్‌లో జోర్డాన్‌రాజు హుస్సేన్‌తో మాట్లాడారని పత్రికలు ప్రకటించినవి.

దేశంలో అమెరికన్ సైన్యాల ఉనికిని అధిక్షేపిస్తూ పారిపెంటు సభ్యులు దాదాపు 80 నుంది ఒక విజ్ఞప్తిపత్రంపై సంతకంచేశారు. వారిలో ప్రతినిధుల సభ అధ్యక్షుడు శ్రీ ఆదల్ ఒసేరాన్ కూడా ఉన్నారు.

సిరియాపై ఆరోపణ

లెబనాన్‌లో హత్యాకాండకు, [illegible] యీ దేశంలోకి [illegible] ప్రవేశించి [illegible] ఆరోపించినది.

సిరియా దేశాంగశాఖ మంత్రి కర్నల్ అబ్దుల్ హమీద్ సిరాజ్ ఉత్తరులపై ఫెదాయీన్‌ను తిరిగిపుచ్చేస్తున్నారని లెబనాన్ ప్రభుత్వం ప్రకటించినది. ఇంతవరకు 60 మంది ఫెదాయీన్‌ను లెబనాన్‌కు పంపారట. ఇప్పుడు మరి 150 మందికి శిక్షణ గరపుతున్నారట.

బ్రిటిష్‌వారి ప్రస్తావం

లెబనాన్‌లో ఉన్న 2,500 మంది బ్రిటిష్ వారిలో 1,000 మంది అప్పుడే దేశం విడిచి వెళ్ళారని ఇక్కడి బ్రిటిష్ రాయబార కార్యాలయం ప్రతినిధి ఈ వేళ ప్రకటించారు.

దేశం విడిచి వెళ్ళమని అధికారత్యాగ బ్రిటిష్‌వారితో చెప్పలేదని ఆయన అన్నారు. ఇంకా మిగిలి ఉన్నవారిలో దాదాపు 1,000 మంది తితిమ్మా విదేశీయులందరు దేశం విడిచి వెళ్ళితే వారితోపాటు ఇతర ప్రాంతాలకు వెళ్లుతారట.

ఐక్ సందేశం

వాషింగ్టన్, జూలై 19: అమెరికా పౌనికులు క్షేమంతో లెబనాన్‌లో ప్రవేశించలేదని, లెబనాన్ ప్రజల స్వాతంత్ర్యం కాపాడడానికి వెళ్ళిన మిత్రులని లెబనాన్‌లో ఉన్న అమెరికన్ సైన్యాలకు పంపిన సందేశంలో అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఈ వేళ తెలియపరిచారు. "లెబనాన్ ప్రజల ఆహ్వానం పైనే మీరు ఆదేశానికివెళ్లా" రని కూడా ఆయన అ

రాజ్యాధిపతులసభ: రష్యా కొత్తసూచన

(1 వ పేజీ తరువాయి)

కాశంలేదు. ఇందువల అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు, భారత దేశాలు, సమితి కార్యదర్శి, తక్షణమే సమావేశం కావాలని సోవియట్ ప్రభుత్వం సూచిస్తోంది. ఇప్పుడిప్పుడే ప్రారంభం కాబోతున్న సైనిక సంఘర్షణను నివారించడానికి తగు చర్యలను తక్షణమే ఈ సమావేశం తీసికోవాలి. ఈ సమావేశం ఏరోజైనా సరే, ఏఘడియలో నైనాసరే జరగాలనే మేం కోరుతున్నాం; ఎంత త్వరగా జరిగితే అంత మంచిది. ఈ సమావేశం జరగడానికి స్థలం, తేదీ అడ్డుగా ఉండవు. కేవలాగాని, మరో తటస్థదేశి రాజధాని నగరంగాని ఏ కారణాలవల్లనైనా పాశ్చాత్య రాజ్యాలకు ఇష్టం కాకపోతే, ఏ ప్రదేశంలోనైనా సరే ఈ సమావేశంలో పాల్గొనడానికి సోవియట్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ముఖ్యమైన విషయం ఏమంటే, సద్బుద్ధి పనికిరాదు."

"అప్పటికే తుపాకులకొద్దులు ప్రారంభం కూతున్నాయి. ఇప్పుడు కాలం ఎంతో విలువైనది. దీనిని ఎంతమాత్రం వృథా చేయకూడదు. ఇందువల ఈ సమావేశం ఈ నెల 22 వ తేదీన జెనీవాలో జరగాలని మేం సూచిస్తున్నాం."

"ఈ విజ్ఞప్తిని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు సరిగా అవగతం చేసికొంటాయనీ, ఈ సూచనను వారు ఆమోదిస్తారనీ, శాంతి స్థాపనకు వారు తమ సంసిద్ధతను తెలియజేస్తారనీ సోవియట్ ప్రభుత్వం ఆశిస్తోంది." అని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, భారత దేశాలు, సమితి కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్‌కు వ్రాసిన లేఖలో శ్రీ కృష్చెవ్ పేర్కొన్నారు.

నెహ్రూకు వ్రాసిన లేఖ వివరాలు

లండన్, జూలై 19: భారత ప్రధాని శ్రీ నెహ్రూకు రష్యా ప్రధాని శ్రీ కృష్చెవ్ వ్రాసిన లేఖ పూర్తిపాఠాన్ని మాస్కో రేడియో నేడు ప్రసారం చేసింది.

ఈ లేఖలో శ్రీ కృష్చెవ్ ఇలా పేర్కొన్నారు: "గౌరవనీయులైన మంత్రి - పశ్చిమ ఆసియా, ఆఫ్రికాలలో ఏర్పడిన పరిస్థితి [illegible] మీకు ఈ లేఖ వ్రాస్తున్నాను. [illegible]లో అమెరికా, జోర్డాన్, బ్రిటన్ దురాక్రమణల ఫలితంగా, [illegible] ఇప్పుడు అత్యంత ప్రమాదకరపరిస్థితి [illegible]. ఇప్పుడు నిర్లక్ష్యంగా [illegible] చర్యలవల్ల సైనిక సంఘర్షణ యుద్ధం వచ్చేప్రమాదం ఏర్పడింది. తమ చర్యలు సైనిక సంబంధమైనవే అని అమెరికా, బ్రిటన్‌లు [illegible]యాయి. కాని సైనిక యుద్ధం [illegible] సులభంగా ప్రపంచయుద్ధానికి [illegible] దారితీసుందని చరిత్ర చెపుతోంది. అమెరికా, బ్రిటన్‌ల దురాక్రమణవల్ల [illegible]ను విస్మరించలేము."

"సైనిక సంఘర్షణను అదుపులో [illegible] అవకాశం ఇప్పుడుంది. ఈ సమయంలో పరిస్థితిని విషమింపజేయడం కాక శాంతి రక్షణకు ఎంతో ప్రాధాన్యతతో అన్ని రాజ్యాలూ వ్యవహరించాలి. ప్రపంచాన్ని యుద్ధం నుండి అడపకుండా సంప్రదింపుల ద్వారా శాంతియుత పరిష్కారంపై విశ్వాసంతో ప్రస్తుత పరిస్థితిని పరిష్కరించాలి."

"ప్రస్తుతం లెబనాన్, జోర్డాన్‌లలో అమెరికా బ్రిటన్‌ల దురాక్రమణ మార్గాన్ని అనుసరించి తమ పాత విధానాన్ని కొనసాగించడమే. ఈ సామ్రాజ్య తత్వానికి మీదేశం ఒక బారి అహుతి అయింది. ఈ తత్వాన్ని విడనాడకపోతే ప్రయత్నం ఎప్పుడూ సంఘర్షణతోనే అంతమైంది. లెబనాన్ సరిహద్దులనుండి అమెరికా, బ్రిటన్‌లు తక్షణమే వైదొలగి, తమ భవిష్యత్తును తేల్చుకోగల బాధ్యతను అరబ్ జాతులకే విడిచిపెట్టడం ప్రస్తుత అశాంతి పరిస్థితికి పరిష్కారమార్గమని సోవియట్ ప్రభుత్వం భావిస్తోంది."

"ప్రస్తుతం ప్రపంచరంగంలో విషమ పరిస్థితులు నడుస్తున్నాయి. యుద్ధం రావడమో, రాకపోవడమే ఇక తేలవలసి ఉంది. ఈ సమయంలో సైనిక సంఘర్షణను నివారించడానికి తగు చర్యలను తీసుకోవడం అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు భారత దేశాలు, సమితి కార్యదర్శి సమావేశం జరపవలసిన అవసరం ఉంది. ఈ సమావేశం ఈ నెల 22 వ తేదీన జెనీవాలోగాని, మరో ప్రదేశంలోగాని జరగవచ్చునని రష్యా సూచిస్తోంది.

సమావేశ కర్తవ్యం

"పశ్చిమాసియా, తూర్పు ఆఫ్రికాలలో ప్రారంభమైన సంఘర్షణ నివారణకు ఈ సమావేశం నిష్టమైన సిఫార్సులను చేయాలనీ, వీటిని భద్రతామండలికి సమర్పించాలనీ రష్యా కోరుతోంది. అరబ్ రాజ్యాలతో కలిసి ఈ సిఫార్సులను భద్రతామండలి పరిశీలించాలని కూడా సోవియట్ భావిస్తోంది. ఈ సమావేశంవల్ల ప్రపంచ రాజ్యాలకు భద్రత, ప్రపంచశాంతి ఏర్పడతాయి. ఈ చర్యను జాతిమతాలతో సంబంధం లేకుండా, అన్ని రాజ్యాల ప్రజలూ వర్తిస్తారు.

"ఆలస్యం జరిగే కొద్దీ శాంతికి ప్రమాదం ఏర్పడుతుందనీ, ప్రపంచాన్ని ఆవరించివున్న భయాందోళనలను తొలగించేందుకు శాంతికాముక శక్తులన్నీ ముందడుగు వేయాలనీ రష్యా భావిస్తోంది. ఈ భావంతో మీరు ఏకీభవిస్తారనే ఆశిస్తున్నాను. శాంతి, భద్రతలకు ప్రమాదం తెచ్చే దురాక్రమణ శక్తులను సానిచ్చే వీలులేదు."

"భారతదేశం పెద్ద దేశాలలో ఒకటనీ, భారతవాణిని ఒక్క ఆసియా దేశాలకేకాక, ప్రపంచ రాజ్యాలే మన్నిస్తాయనీ సోవియట్ ప్రజలకు తెలుసు. యుద్ధ నివారణకు అవకాశం ఉన్న తరుణంలో, దీని నివారణకు శాంతి కాముక రాజ్యాల సమష్టికృషి సఫలం కావడానికి మీకు సాధ్యమైన ప్రయత్నాలన్నీ చేయగలరని సోవియట్ ప్రభుత్వం ఆశిస్తోంది. అలసట అనేది లేకుండా భారత ప్రజలు ధైర్య సాహసాలతో జీవనైతే ఎదుర్కొన్నారో, దానిని శాంతి కాముక భారతదేశం సమర్థించడమంలో మాకు సందేహం ఏమీ లేదు. తక్షణం సమావేశం జరగాలన్న ప్రతిపాదనను సమర్థించడం ద్వారాను, దానిలో పాల్గొనడం ద్వారాను ప్రపంచ శాంతిస్థాపనకు భారత దేశం మహదీయమైన కృషి చేయగలదు. మీతోపాటు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సుల అధిపతులకు కూడా లేఖలు వ్రాస్తున్నాను."

నాసర్ రహస్యపయాణం: 'న్యూయార్క్‌టైమ్స్' వ్యాఖ్య

న్యూయార్క్, జూలై 19: సిరియానుగాని, ఇరాక్ రిపబ్లిక్‌నుగాని పాశ్చాత్య రాజ్యాలు ఎదుర్కొంటే, రష్యానుండిగాని, ఇతర దేశాలనుండిగాని శ్రీ జామర్ పూర్తి సహాయాన్ని కోరతారనీ, ఈ పరిస్థితిలో తన పరిస్థితి ఏమైనా సరే ఆయన లెక్కచేయరనీ న్యూయార్క్ టైమ్స్ పత్రిక వ్రాసింది.

మాస్కోకు శ్రీ నాసర్ రహస్యంగా వెళ్లి, కృష్చెవ్‌తో జరిపిన సంప్రదింపులు ఈ పత్రిక కైరో విలేకరి ఇలా తెలియజేశాడు: "ప్రపంచ శాంతి భంగం వచ్చే చర్యను పశ్చిమాసియాలో తీసికోవద్దని శ్రీ కృష్చెవ్‌కు నాసర్ విజ్ఞప్తి చేశారు. సిరియా ప్రాంతంపై పాశ్చాత్య రాజ్యాలు దాడిచేస్తే, రష్యా ఎంతవరకూ సహాయం చేస్తుందనే విషయాన్ని కూడా శ్రీ నాసర్ అడిగారని విశ్వసనీయంగా తెలుస్తోంది. లెబనాన్, జోర్డాన్‌లలో అమెరికా, బ్రిటన్ సైన్యాల ప్రవేశానికి శ్రీ నాసర్ తీవ్రంగా ఆందోళన చెందారు. ఈ కారణంగా రష్యా తీసుకొనే చర్యవల్ల మూడవ ప్రపంచ యుద్ధం రావచ్చునని ఆయన ఆందోళన పడ్డారని తెలుస్తోంది. తానుగానీ, తమ మిత్రులుగానీ కొనసాగించబడ్డ చర్యలకు శ్రీ నాసర్ చెప్పారు. నాసర్ అరబ్ జాతీయోద్యమాన్ని పాశ్చాత్య రాజ్యాలు నాశనం చేయాలనే భావంతో, తమ ఆహ్వానంలేకుండా పోలియట్ వలంటీర్లు పశ్చిమాసియాలో దిగకచ్చునని అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం భయపడింది. కాని, సిరియానుగాని, ఇరాక్ రిపబ్లిక్‌నుగాని పాశ్చాత్య దేశాలు రెచ్చగొట్టాలే - భయపడి ఏమయినా రష్యాకో, మరో దేశానికో శ్రీ నాసర్ పూర్తిసహాయం కోరతారు."

పాశ్చాత్యులకు నాసర్ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

లేరు."

శాంతిఅంటే కూడ సమ్మతంఉంది. మేము, మాతోపాటు మన సమస్త ప్రపంచమూ శాంతంగా బ్రతకాలని మా కోరిక. అయితే అంతమాత్రాన, మా సరిహద్దులపై దాడిజరిగితే సహించేది లేదు. మా దేశం పైనే గాదు, స్వతంత్రంగాఉన్న మా సోదర అరబ్ దేశాలలో జరిపే దాడిజరిగినా ఉపేక్షించి ఊరుకోం."

"స్వేచ్ఛాజీవుల ఆలోచనాధోరణి ఇది. సామ్రాజ్యవాదులకు శకం అంతరించింది. దేశద్రోహుల రోజులు గడిచాయి. శత్రువులు ఏజెంట్లకు ఈ ప్రాంతంలో చోటులేదు. కాబట్టి ప్రపంచ దేశాలు మా ఆలోచనను, మా విధానాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను" అని శ్రీ నాసర్ అన్నారు.

సామ్రాజ్యవాదాన్ని తుడిచివేస్తాం

ఇరాక్‌ప్రధాని ప్రకటన

"సామ్రాజ్యవాదాన్ని, సామ్రాజ్యవాది ఏజెంట్లను నిర్మూలిస్తాం; అవినీతిని తుడిచి పారవేస్తాం" అని ఇరాక్ ప్రధానమంత్రి బ్రిగేడియర్ అబ్దుల్ కరీం కాశిం ఈజిప్షియన్ వార్తాపత్రిక విలేకరితో సంభాషిస్తూ చెప్పారు.

ఇరాక్‌కు ముస్లింరాజ్యాలకు మధ్య ఐకమత్యాన్ని పునఃస్థాపిస్తామని ఆయన అన్నారు.

"మా ఉద్యమమంతా చాలా రహస్యంగా నడిచింది; ముహూర్తపు ఘడియ యవరకూ సామ్రాజ్యవాదులకు తెలియదు. జూలై 14 తేదీ ప్రాతఃకాలమున, విప్లవాన్ని నెరవేర్చాము. ఇరాక్‌లో నూతనశకం ఆరంభమైంది. ఇక ఇరాక్ రిపబ్లిక్‌కు, సోదర రాజ్యాలకు మీకు ఆటే లేదా కనిపించదు. ఒక దేశానికి ఒక దేశానికి మధ్య వివాదతరమాపం" అని శ్రీ కాశిం అన్నారు.

సైనిక కళాశాలలో పటం పుచ్చుకొన్నది లగాయతూ, ఇరాక్ లో విప్లవం లేదనీయాలని అనుకొంటూ ఉండేవాణ్ని, రాజకీయపరిస్థితులు ఇప్పుడు మరీ అధ్వాన్నంగా తయారవడంచేత వాటిని చక్కదిద్దాలని ప్రయత్నించామని శ్రీ కాశిం వెల్లడించారు.

అరెస్టయిన ఉన్నతోద్యోగులమీద ఆరోపణలేమిటి? అని ఉపప్రధాని సలాం ఆరిఫ్‌ను అడగ్గా, వారందరినీ సైనిక న్యాయస్థానం విచారిస్తుందని, వివరాలన్నీ కొద్దిరోజుల్లో ప్రకటిస్తామని ఆయన జవాబు చెప్పారు.

సమాఖ్యనుంచి నిష్క్రమణ

అమెరికాకు ఇరాక్ వర్తమానం

వాషింగన్, జూలై 19: ఇరాక్ జోర్డాన్‌ల సమాఖ్యనుంచి, ఇరాక్ వైదొలగిందని ఇక్కడి ఇరాక్ ప్రతినిధి, శ్రీ సాదెక్ మహీ నిన్న అమెరికా విదేశాంగశాఖకు తెలియపర్చారు.

ఇరాక్ జోర్డాన్‌ల సమాఖ్యకు, జోర్డాన్ రాజు హుస్సేన్ అధిపత్యం స్వీకరించారుగదా అని ఒక విలేకరి ఆయనకు జ్ఞాపకం చేయగా, జోర్డాన్ రాజు హుస్సేన్‌తో మాకేమీ సంబంధం లేదు." అని మహీ అన్నారు.

శ్రీ మహీ నిన్న అమెరికా విదేశాంగశాఖ సహాయ కార్యదర్శి శ్రీ విలియం రాంట్రీని కలుసుకొని, ఇరాక్‌లోని 2 వేలమంది అమెరికన్లను ఖాళీ చేయించడం అవసరమని, అమెరికా విదేశాంగశాఖ అనుకొన్నట్లయితే, ఈ విషయంలో ఇరాక్ ప్రభుత్వం తోడ్పడుతుందని చెప్పారు. అయితే అమెరికన్‌లు ఇరాక్ నుంచి వెళ్ళిపోవలసిన అవసరం తమకు కన్పించడం లేదని ఇరాక్‌లో అంతా ప్రశాంతంగా ఉందని ఆయన అన్నారు. వాషింగన్‌లోని ఇరాక్ రాయబారి కార్యాలయం సిబ్బంది అంతా కొత్త ప్రభుత్వంవైపు మళ్ళింది అని శ్రీ మహీ వెల్లడించారు.

అమెరికన్లకు రక్షణ: బాగ్దాద్ అధికార్ల హామీ

ఇరాక్‌లోని అమెరికన్ల ఆస్తిపాస్తులకు ప్రాణాలకు, ఎటువంటి హాని సంభవించకుండా కాపాడతామని, బాగ్దాద్ అధికారులు అక్కడి తమ రాయబారికి హామీ ఇచ్చినట్లు అమెరికా విదేశాంగశాఖ ఇవాళ ప్రకటించింది.

ఇరాక్‌ను వదలిపోదలచుకొన్న అమెరికనను స్వేచ్ఛగా వెళ్లనిస్తామని, అవసరమైన బందోబస్తు ఏర్పాట్లన్నీ చేస్తామని ఇరాక్ ప్రభుత్వం మాట ఇచ్చింది.

ఇరాక్‌లో ఉన్న 1964 మంది అమెరికన్లలోనూ దాదాపు 1200 మంది ఆదేశం వదలిరావచ్చునని కొద్ది రోజుల్లోనే వీరి వలస మొదలవుతుందని, పశ్చిమాసియాలో పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉండటం, రవాణా మార్గాలు ముఖ్యంగా ఇరాక్‌లో— విచ్ఛిన్నమైపోవడమే ఇందుకు కారణమని విదేశాంగశాఖ ఉద్యోగులు చెప్పారు.

అమెరికా విదేశాంగశాఖ, కాన్సులిక ప్రతినిధి పీటర్ టుల్లి, ఇరాక్ ప్రతినిధి శ్రీ మహీ తన ప్రభుత్వం, తిరుపు ఉత్తరం అందజేసినమాట నిజమేనని ధృవపర్చారు. అయితే, ఇరాక్ కొత్త ప్రభుత్వాన్నిగాని, వాషింగన్‌లో ఆ ప్రభుత్వానికి శ్రీ మహీని ప్రతినిధిగాగాని అమెరికా ప్రభుత్వం గుర్తించలేదని, ఇరాక్‌తో ఇప్పుడు రాయబార సంబంధాలేవీ లేవని, శ్రీ టుల్లీ చెప్పారు.

మంగళ, శనివారాల్లో మాత్రమే వెళ్లాలి

ఇరాక్ వదలిపోదలిచిన విదేశీయులు వారంలో రెండు రోజులు—మంగళవారం, శనివారం-మాత్రమే వెళ్ళాలని, తతిమ్మా రోజులలో పోనివ్వడం జరగదని, బాగ్దాద్ రేడియో నిన్న రాత్రి ప్రకటించింది. భూమ్యాకాశ సముద్ర మార్గాలలో, ఏ మార్గంలోనైనా వెళ్ళవచ్చు.

ఇరాక్ విమానాశ్రయాలలో, విమానాల రాకపోకలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే పరిమితం చేశారు.

బొంబాయిలో తీవ్ర వర్షాలు

భవనం కూలి యిద్దరి మృతి

బొంబాయి, జూలై 19: రాత్రి నుంచి తెరిపిలేకుండా ధారాపాతంగా కురుస్తున్న వర్షాలకు, నగర మధ్యభాగంలోని నాగ్‌పాడా ప్రాంతంలో నాలుగు అంతస్తుల భవనంకూలి, ఒక పసిబిడ్డ, 19 ఏళ్లి యువకుడు మరణించారు. మరో 14 మంది గాయపడ్డారు.

మరో రెండుయిళ్ళు గూడా కూలిపోయినట్లు, దారి ప్రక్కన అక్కడక్కడ కొన్నిచోట్లు పడిపోయినట్లు వార్తలు వచ్చాయి. టార్టియోప్రాంతంలో ఒకయింటి గోడ కూలి, ముగురు గాయపడ్డారు.

ఈ వారంలో యింత అతిగాలివర్షాలు కురవటంయిది రెండవసారి. నేటివర్షాలకు నగరంలో రాకపోకలు ఎక్కడివక్కడ స్తంభించి పోయాయి. ప్రక్కనేఉన్న థాణా జిల్లాలో బస్సులను నిలిపివేశారు. రైళ్ళ రాకపోకలకు గూడా ఆటంకం కలిగింది.

కళ్యాణ్ ఆవతల రైలుమార్గం ప్రవాహంలో మునిగిపోవటంవల్ల ఆ మార్గం మీద రైళ్ళు నడవటంలేదు.

పోచంపాడు, ఇచ్చంపల్లి ప్రాజెక్టులను వెంటనే నిర్మించాలి

తెలంగాణా ప్రజల కోరిక అని శ్రీ పిడతల రంగారెడ్డి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 19: పోచంపాడు, ఇచ్చంపల్లి ప్రాజెక్టులను వెంటనే నిర్మించవలసినదిగా తెలంగాణా ప్రజలు కోరుతున్నారని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి వివరించారు.

వరంగల్లు, కరీంనగరం, నిజామాబాదు, మెదక్ జిల్లాల్లో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి పర్యటించివచ్చారు. ఆయా జిల్లాలలోని కాంగ్రెసు కార్యకర్తలతో చాలా ఉత్సాహం కనిపిస్తోందని, నిర్మాణాత్మక పనులకు ఆ ఉత్సాహాన్ని వినియోగించుకోవాలనీ తమ పర్యటన అనుభవాలను వివరించుతూ శ్రీ రంగారెడ్డి చెప్పారు. ఆగస్టు మొదటివారంలో కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను చేర్చే కార్యక్రమం అమలు జరపవలసినదిగానూ, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు-అధ్యక్షురాలుగా, జిల్లాలోని కానవసభ్యులలో కొంతమంది సభ్యులుగా జిల్లాలలో ప్రజల కోరికల సాధన సంఘాలను ఏర్పాటు చేసి పని జరిగేట్లు చూడవలసినదిగా ఆయా ప్రాంతాలలోని కాంగ్రెసు కార్యకర్తలకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు విజ్ఞప్తిచేశారు. ఈ సంఘాలు కనీసం నెలకొకసారి అయినా సమావేశం కావాలి. ప్రజల సమస్యలు పరిష్కారం కావడానికి వీలుగా వాటిని జిల్లాధికారులకు తెలియజెయ్యాలి. రాష్ట్రమంతటికీ సంబంధించిన సమస్యలనేవైనా ఉంటే ప్రదేశ్‌కాంగ్రెసు త్వరలో ఏర్పాటు చేయనున్న అనుసంధాన సంఘానికి వాటిని తెలియజెయ్యాలి. మూడు నెలలకొకసారయినా మండలికాంగ్రెసు సంఘాల అధ్యక్షుల సమావేశం జరగాలి. అవినీతి చాలా ఎక్కువగా ఉన్నది కనుక అవినీతి నిర్మూలన సంఘాలను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నానని శ్రీ రంగారెడ్డి చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు:

ఇంజనీరింగు కళాశాలను, వైద్య కళాశాలనూ ఏర్పాటు చేయించవలసినదిగా వరంగల్లు పౌరులు కోరుతున్నారు. పోచంపాడు ప్రాజెక్టుకోసం ఆందోళన చేస్తున్నారు. పోచంపాడు ప్రాజెక్టు [illegible] కాలాని కరీంనగరం ప్రజలు కోరుతున్నారు. నిజాం సాగరం ప్రాజెక్టు కాలవల నీటి పంపిణీ సక్రమంగా జరిగే ఏర్పాట్లు చేసి చెరువుంట దెబ్బతినకుండా ఉండేట్టు కాలవలను బాగుచేయించ వలసినదిగా నిజామాబాదు జిల్లాప్రజలు అడుగుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న చెరువులనూ, రోడ్లనూ వెంటనే బాగుచేయించవలసినదిగా మెదక్ జిల్లా ప్రజలు కోరుతున్నారు. చాలా సంవత్సరాలుగా సాగుచేస్తున్న భూములకు ఆయా రైతులకు పట్టాలను ఇప్పించవలసినదిగా అడుగుతున్నారు.

కాంగ్రెసు కార్యకర్తలతో మంత్రులు ఇతోధిక సన్నిహిత సంబంధాలు పెట్టుకోటం అవసరమని కర్నూలు, అనంతపురం, కడప, నెల్లూరు జిల్లాల కాంగ్రెసు కార్యకర్తలు కోరుతున్నారని ఆ జిల్లాల్లో తన పర్యటనానుభవాలను వివరించుతూ శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి చెప్పారు. కాంగ్రెసు సంఘాలలో మహిళలూ, విద్యార్థులూ, యువజనుల విభాగాలను ఏర్పాటు చేయడంఅవసరమన్నారు. పకాలంలో వానలు కురవనందున శిస్తు మినహాయింపు సౌకర్యం ఇచ్చి, తక్కావి ఋణాల వసూలును వాయిదా వేయించ వలసినదిగా కడపజిల్లా రైతులు కోరారని చెప్పారు. అక్కడి రైతుల స్థితిని రెవెన్యూ మంత్రికి తాను వివరించిన మీదట ఆ జిల్లాలోని 75 గ్రామాల రైతులకు శిస్తు మినహాయింపు సౌకర్యాన్ని మంత్రి నిన్న మంజూరుచేశారని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు. కడప-కర్నూలు కాలవను ఇంకా బాగుచేయించడం అవసరమని ఆ రెండు జిల్లాల రైతులూ కోరారు. సోమశిల, ఆనంతిపాగరం ప్రాజెక్టులు కావాలని నెల్లూరుజిల్లా ప్రజలు అడుగుతున్నారు. పంచాయతీ సమితుల పనులను బాగా జరిగించాలనే ఉత్సాహం కనిపిస్తోంది. నీరా సహకార సంఘాలను సక్రమంగా నిర్వహించాలని కాంగ్రెసు కార్యకర్తలు కోరుతున్నారు. ఆగస్టు మొదటివారంలో ఇతోధికంగా కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను చేర్పించడానికి కాంగ్రెసు కార్యకర్తలు దీక్షబహించారని కూడా శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

శ్రీ పెమ్మరాజు వెంకట్రావు వివరణ

చాలాచోట్ల కమ్యూనిస్టుల ప్రాబల్యం తగ్గిందనీ ముఖ్యంగా నల్లగొండ జిల్లాలోని 7 తాలూకాలకూగాను ఆరు తాలూకాలలో కమ్యూనిస్టుల ప్రాబల్యం తగ్గిందనీ ఖమ్మం, నల్లగొండ, నుమబూబ్‌నగరం, విశాఖపట్టణం జిల్లాల్లో తన పర్యటనానుభవాలను వివరించుతూ ప్రదేశ్ కాంగ్రెసు మరొక కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు: "ప్రజలపనులను సరిచేర్చడంలో అధికారులు అవసరంగా కాలయాపన చేస్తున్నారనే ఫిర్యాదొకటి ఉన్నది. మంత్రులు పార్టీ బలపడాలనే దృష్టితో వ్యవహరిందడంలేదని కాంగ్రెసుకార్యకర్తలు ఫిర్యాదుచేస్తున్నారు. కాంగ్రెసు కార్యకర్తలను మంత్రులు కలుసుకోడం లేదని కూడా అంటున్నారు. పరాయి ప్రభుత్వ విధానాలే ఇంకా అమలుజరుగుతున్నవని అంటున్నారు. గ్రామాధికారుల ప్రాబల్యం ఇదివరకటికంటే ఎక్కువైంది. నల్లగొండజిల్లాలో కాంగ్రెసు ప్రాబల్యం పెరిగింది. నాగార్జునసాగరంవద్ద ఆగిపోతున్న రైలుమార్గాన్ని నల్లగొండ మీదుగా భువనగిరిదాకా పొడిగించవలసినదిగా నల్లగొండజిల్లా ప్రజలు అడుగుతున్నారు. చాలా సంవత్సరాలుగా తాను సాగుచేస్తున్న భూములకు తమకు పట్టాలు ఇప్పించవలసినదిగా రైతులు కోరుతున్నారు."

"వంశధార, తీరప్రాజెక్టులను గురించి శ్రీకాకుళం జిల్లా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. విశాఖ, శ్రీకాకుళంజిల్లాలోని 21 తాలూకాలనూ మూడు జిల్లాలుగా విభజించి విజయనగరం ప్రధాన కేంద్రంగా 7 తాలూకాలతో మరొక జిల్లాను-మూడవ జిల్లాను- ఏర్పాటుచేయవలసినదిగా కోరుతున్నారు. విలైనంత త్వరగా చెరువులను బాగుచేయించవలసినదిగా మహబూబ్‌నగరంజిల్లా ప్రజలు అడుగుతున్నారు. మొత్తం మీద ఇప్పుడుకూడా కాంగ్రెసు మాత్రమే తమకు మేలు చేయగలదని ఈ జిల్లాలలోని ప్రజలు ఇంకానమ్ముతున్నారు."

గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలో తమ పర్యటనానుభవాలను వివరించుతూ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి శ్రీ పి. వి. నరసింహారావు ఒక నివేదికను సమర్పించారు.

క్రీడారంగం

కామన్వెల్తు కీడలు

100 గజాల పరుగులో కెం. గార్డ్నర్ గెలుపు

కార్డిఫ్, జూలై 19: కామన్వెల్తు క్రీడలలో 100 గజాల పరుగులో జమైకా ప్రతినిధి కీత్ గార్డ్నర్ నేటి అపరాహ్నం గెలుపొందాడు. గార్డ్నర్ 9.4 సెకన్లలో 100 గజాలు పరుగెత్తాడు. ఇది కామన్వెల్తు క్రీడలకు కొత్త రికార్డు.

100 గజాల పరుగు ఫైనల్‌లో బహామాస్ ప్రతినిధి టి. రాబిన్సన్ రెండవ స్థానాన్ని (9.6 సెకన్లు); కెనడా ప్రతినిధి ఎమ్. అగస్టిని మూడవ స్థానాన్ని (9.6 సెకన్లు) ఆక్రమించారు.

పురుషుల జావెలిన్‌తో ఫైనల్‌లో సి. స్మిత్ (ఇంగ్లండ్) గెలుపొందాడు. దూరం 238 అడుగుల 10½ అంగుళాలు-కామన్వెల్తు క్రీడలలో కొత్త రికార్డు. ఈ ఫైనల్‌లో జె. ఖాన్ (పాకిస్తాన్) రెండవస్థానాన్ని (232 అడుగుల 4½ అంగుళాలు), కెనడా ప్రతినిధి హెచ్. మాన్స్ మూడవ స్థానాన్ని (231 అడుగులు) ఆక్రమించారు.

స్త్రీల షాట్ పుట్ పోటీలలో వాలెరీస్లోపర్ (న్యూజిలాండ్) కొత్తరికార్డు నెలకొల్పారు. వాలెరీస్లోపర్ 51 అడుగుల దూరం విసిరారు.

భారత ప్రతినిధులలో కిరంజిత్ సింగ్ హైజంప్ పోటీనుంచి, జె. సింగ్ పురుషుల 440 గజాల హర్డిల్స్ పోటీనుంచి స్త్రీల 100 గజాల పోటీనుంచి నిష్క్రమించారు.

దక్షిణాఫ్రికా ప్రతినిధి గర్డ్ పోట్ గీటర్ 440 గజాల హర్డిల్స్ సెమి ఫైనల్స్‌లో కొత్తరికార్డు స్థాపించాడు. పోట్ గీటర్ అదూరం 51.1 సెకన్లలో పరుగెత్తాడు.

హైజంప్ ఫైనల్‌లో జమైకా ప్రతినిధి ఇ. హైస్లీ (6 అడుగుల 9 అంగుళాలు) గెలుపొంది కొత్తరికార్డు నెలకొల్పారు.

వాలెరీసాపర్ స్త్రీల షాట్ పుట్ ఫైనల్‌లో, ఆస్ట్రేలియా ప్రతినిధి బిల్ పవర్ ఆరుమైళ్ళ పరుగు ఫైనల్‌లోను (28 నిమిషాల 47.8 సెకన్లు) గెలుపొందారు. పవర్ కొత్తరికార్డు స్థాపించారు.

స్పోర్టింగ్ యంగ్‌స్టర్స్ గెలుపు

మద్రాసు, జూలై 20: మద్రాసు యునైటెడ్ క్లబ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో గత సాయంకాలం స్పోర్టింగ్ యంగ్ స్టర్స్ జట్టు 2-1 స్కోరుతో రాయపురం జె. ఎమ్. సి. ఎ. ను ఓడించి రెండవ రౌండ్‌లో ప్రవేశించారు.

రాయపురం జట్టు తరపున సుందర రాజన్ ఒకగోలు, స్పోర్టింగ్ యంగ్ స్టర్స్ తరపున జయపాల్ రెండు గోల్సు చేశారు.

ఆకాశవాణి

మంగళవారం, జూలై 22

హైదరాబాదు.
(405.4 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తె. వా. 7-15 ఎస్. సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ (విజయవాడనుంచి రిలే) 7-45 సుగమ సంగీత్ 8 ఆం.వా. 8-15 హిం.వా. 8-30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 క్వాజా మహమూద్ బేగ్: ఘజల్.

మ॥ 12-30 వి. వి. పాటన్‌కర్ 1 మహిళా సమాజం 1-30 వాద్యగోష్ఠి 1-50 తె. వా. 2 సుగమసంగీత్ 2-10 ఉ. వా. 2-20 ఉన్నత పాఠశాలలకు 2.50 విరామసంగీతం 3 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుంచి రిలే) 3-30 విరామ సంగీతం 3-45 పాఠశాలలకు (ఉర్దూ) 4-15 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామసీమ 7 తె. వా. 7-15 గ్రామసీమ 7-30 హిందీ ప్రసంగం 7-40 విరామసంగీతం 7 45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 భక్తి సంగీత్: టి. టి. సీతి, కమలారాఘవన్ 8 సంగీత గోష్ఠి 9 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 నాగార్జునసాగర (హిందీ రూపకం) 10 వి. వి. పాటన్‌కర్: హిందూస్థానీ గాత్ర సంగీతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6.30 శుభోదయం 6.35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని 7 తె వా 7-15 ఎస్. సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ 7-45 సంగీత శిక్షణ 8 ఆం వా 8-15 హిం వా.

మ॥ 1 మహిళా సమాజం (హైదరాబాదు నుంచి రిలే) 1-30 విరామసంగీతం 1-40 హిం వా 1-50 తె వా 2 వీణ 2.20 ఉన్నత పాఠశాలలకు 2-50 వీణ 3 మాధ్యమిక పాఠశాలలకు 3-30 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 శిష్టు శ్రీరామశాస్త్రి: వీణ, శ్రీ కె. ఎస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి, 8-30 సుగమ సంగీత్ 9 ఆం వా 9-15 సాహిత్యవందిని 9-30 ఆకాశవాణి వాద్యబృందం 10 ఎస్. సూర్యనారాయణమూర్తి: క్లారినెట్, 10-30 వాతావరణ సూచన, ప్ర

సరుకుల రవాణాలో కొన్ని సౌకర్యాలు

లాల్‌బహదూర్‌శాస్త్రి వివరణ

బొంబాయి, జూలై 18: ఎగుమతికి ఉద్దేశించిన సరుకులను రైలుద్వారా రవాణాచేసేటప్పుడు కొన్ని సౌకర్యాలు కలుగజేసేందుకు తమశాఖ ఒక పథకం రూపొందిస్తోందని వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేటిరాత్రి మహారాష్ట్ర వాణిజ్య మండలి తమకు జరిపిన సత్కారసభలో ప్రసంగిస్తూ వెల్లడిచేశారు. సరుకులవారీ ప్రాతిపదికపై ఇటువంటి సౌకర్యాలు కలిగించడానికి రైల్వేశాఖకూడా సూత్రప్రాయంగా ఆమోదించిందని చెప్పారు. ప్రస్తుతం రు 600 కోట్ల సరుకులు ఏటా ఎగుమతి అవుతున్నాయనీ, దీనిని మరో రు 50 కోట్లు ఒక్క ఏడాదిలో పెంచాలనీ, శ్రీ శాస్త్రి సూచించారు. విదేశాలకు పారిశ్రామిక ప్రతినిధివర్గాలను పంపాలనీ, ఎగుమతులకు అవకాశాలు చూడాలనీ కోరారు.

జలాంతర్గామి విధ్వంసక నౌక

భారత నౌకాదళానికి చేరిక

బ్రైన్‌హెడ్ (ఇంగ్లండు), జూలై 18. జలాంతర్గాములను కనిపెట్టి ధ్వంసం చేయగల ఒక యుద్ధ నౌకను భారత నౌకాదళానికి చేర్చారు. ఈ నౌకకు శ్రీమతి దేవికా త్రివేదీ నేడు ప్రారంభంచేసి ఐ. యన్. యస్. తల్వార్ అని నామకరణం చేశారు. అత్యాధునికమైన పరికరాలు, ఆయుధాలు, అన్నీ దీనికి అమర్చుతారు. క్యామెల్ లైర్డ్ అండ్ కంపెనీ దీనిని తయారుచేసింది.

త్రిచూర్, జూలై 18: ప్రభుత్వం నడిపిస్తున్న సీతారాం బట్టల మిల్లుల కార్మికులలో ఇద్దరు ఆమరణ నిరాహారదీక్ష పూనారు. కమ్యూనిస్టు ప్రభుత్వం కార్మికుల పట్ల ప్రదర్శిస్తున్న వైఖరిని అక్షేపిస్తూ తాము ఈపనిచేస్తున్నట్లు ఈ ఇద్దరూ తెలియ జేస్తున్నారు.

చౌదరీసంఘ సిఫార్సుల అమలు

ప్రభుత్వానికి డాక్ కార్మిక నాయకుని వినతి

బొంబాయి, జూలై 18: చౌదరీ సంఘ సిఫార్సులు పూర్తిగా అమలు పరచడానికి కేంద్ర రవాణాశాఖ అంగీకరించి వుండవలసిందని జాతీయ డాక్ కార్మికుల సమాఖ్య కార్యదర్శి శ్రీ హెచ్. యన్. త్రివేది ఢిల్లీలో నాలుగురోజుల పాటు జరిగిన చర్చలలో పాలొని తిరిగి వచ్చాక తమ అభిప్రాయం వెల్లడించారు. అయితే ప్రస్తుత పరిస్థితిలో సమ్మె తలపెట్టబోమని, సంప్రతింపులు కొనసాగిస్తూనే ఉంటామని అవి విఫలమైతే ఒక జాతీయ తీర్పు సంఘానికి నివేదించమని కోరగలమని వివరించారు.

న్యూఢిల్లీలో నేటి చర్చలుకూడా అంత ఉత్సాహంగా జరగలేదని తెలిసింది. ప్రభుత్వ తుది నిర్ణయం ఇంకా తేలలేదు.

శ్రీ మన్నారాయణకు సిబ్బంది వీడ్కోలు

న్యూఢిల్లీ జూలై 18: ప్రణాళికా సంఘ సభ్యులుగా నియమితులై కాంగ్రెస్ కార్యదర్శి పదవినుంచి విరమిస్తున్న శ్రీ శ్రీ మన్నారాయణకు అఖిలభారత కాంగ్రెసు సంఘ కార్యాలయ సిబ్బంది వీడ్కోలు సత్కారం చేశారు. ప్రధాని శ్రీ నెహ్రూ, శ్రీ ధేబర్, శ్రీ పంత్ ప్రభృతులు పాల్గొన్నారు.

గ్రామాలలో పేదలకు సహాయం

న్యూఢిల్లీ, జూలై 18: గ్రామాలలో భూమిలేని వ్యవసాయ కూలీలు, ఇతర వృత్తులపై ఆధారపడిన పేదలకు సహాయకారిగా ఉండే విధంగా సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని పునర్నిర్మిస్తున్నారని ఒక ప్రకటన వెలువడింది. ఎక్కువ మంచినీటి బావులు, కోళ్ల పెంపకానికి ప్రోత్సాహం, గ్రామీణ, చిన్న పరిశ్రమలు, ఆదనపు పాఠశాలలు, ఈ కార్యక్రమంలో భాగాలు.

శాస్త్రీయదృక్పథం ప్రచారంచేయాలి

హుమయూన్ కబీర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ. జూలై 18: దేశంలో శాస్త్రీయదృక్పథం ప్రచారం చేసేందుకు. ఇందు కనువైన వాతావరణం కల్పించేందుకు ముందు "మనిషిని" సంస్కరించడం ప్రారంభం కావాలని, ఇందుకుకూడా పెట్టుబడి అవసరమనీ, శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖా మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నేడు సూచించారు. ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కబీర్ ఇలా అన్నారు.

మానవులను ఉత్తములుగా సంస్కరించడానికి దేశంలో అంతగా కృషిజరగడంలేదని, ఎంతసేపూ దేశావసరాల సంగతే చూస్తున్నారనీ, మనలో చాలామంది వాదిస్తున్నారు. భారత ప్రభుత్వం ప్రతిపాదించిన శాస్త్రీయ విధానం విద్యాభివృద్ధి నిమిత్తమే ఉద్దేశించబడింది. ఎక్కువ నిధులు ఇందుకు కేటాయించడమే దాని లక్ష్యం. 'విద్య' అంటే దాని అసలు ప్రాతిపదిక ఏమిటో తెలుసుకుని అక్కడినుంచి విద్యాబోధన ప్రారంభించడం అవసరమని ప్రభుత్వ శాస్త్రీయ విధానం భావిస్తోంది. పాఠశాలల పాఠ్యప్రణాళికలలో శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానం ప్రవేశపెట్టి క్రమేణా ప్రజలందరికీ లభించేట్లు చూడాలి."

"అమెరికా, రష్యాలలో శాస్త్రీయ విద్యగురించి పాఠశాలదశలోనే ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారు. శాస్త్రవిజ్ఞానం, గణితం గురించి మనం చాలినంత శ్రద్ధ వహించడంలేదు. శాస్త్రవిషయాలు, సాంఘిక శాస్త్రాలు, టెక్నాలజీ, వీటన్నిటినీ విడివిడిగా చూడకూడదు. విశ్వవిద్యాలయ స్థాయిలో శాస్త్రవిజ్ఞానానికి సంబంధించిన ఆవశ్యక పాఠశాలలు అభివృద్ధి చేయాలి. శాస్త్రవిషయాల అధ్యాపకుల స్థితిగతులు అభివృద్ధిపరచాలి."

కుర్వాయ్ జైల్లోంచి బందిపోట్ల పలాయనం

భోపాల్, జూలై 18: భిల్సాజిల్లాలోని కుర్వాయ్ సబ్ జైలులోంచి బందిపోటు దొంగలు ఛురా, కరణ్ సింగ్‌లు, మరి ఎనిమిదిమంది అనుచరులతో గూడా పారిపోయారు.

ఈ పారిపోయేప్పుడు వాళ్ళు, రైఫిళ్లను, ఒక టామీ తుపాకిని, 150 తుపాకిగుళ్లను గూడా ఎత్తుకొని పోయారు.

ఆ తర్వాత పోలీసువారిని వెంటబడి తరిమారు. కుర్వాయ్ సీవార్లలో వారికి వారికి పోరాటం సాగింది. ఇందులో కరణ్ సింగ్ చనిపోయినట్లు, మరిఇద్దరు బందిపోట్లు గాయపడ్డట్లు తెలుస్తోంది.

తిరువాంపలిలో జూలై 14 నుంచి జరిగిన సర్వోదయ కార్యకర్తల సభలో రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్, శ్రీ ప్రభాకర్‌జీ, శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డి.

తిరుళిపాడు గాంధీ స్మారక నిధి ఆధ్వర్యాన తిరుళంలో వెలువరించిన "గాంధీజీ జీవితం, వారి రచనలు" రెండవ సంపుటాన్ని ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ 15వ తేదీన మద్రాసు నగరంలోని రాజాజీ మందిరంలో ఆవిష్కరించారు.

పాకిస్తాన్ అఖిల పక్ష సమావేశం

ముస్లింలీగుచే బహిష్కరణ

కరాచీ, జూలై 18: దేశంలో సాధారణ ఎన్నికలకు తేదీ నిర్ణయించే నిమిత్తం ప్రధానమంత్రి ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశమును తమపక్షం బహిష్కరిస్తుందని పాకిస్తాన్ ముస్లింలీగు అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ ఖయ్యూం ఖాన్ ప్రకటించారు. ఈ సమావేశం రేపు కరాచీలో జరుగవలసి వుంది.

ఈ సమావేశం మీద ప్రధాని షురావరీ ఎత్తుల పరిణామం అని శ్రీ ఖయ్యూంఖాన్ అన్నారు. ఎన్నికలను వాయిదా వేసేందుకే ఈ సమావేశం జరుగుతోందనీ, అసలు ఈ సమావేశం అవసరమే లేదని ముస్లింలీగు అధ్యక్షుడు అన్నారు.

చారిత్రక ప్రాంతాలు సందర్శన

ప్రభుత్వోద్యోగులకు అవకాశాలు

ఢిల్లీ, జూలై 19: ప్రభుత్వోద్యోగులు వారి కుటుంబాలు చారిత్రక ప్రాముఖ్యం గల ప్రాంతాలనూ, అభివృద్ధి నిర్మాణాలనూ సందర్శించేందుకు కేంద్రప్రభుత్వశాఖలు ఏర్పాటుచేస్తున్నవి.

రవాణాశాఖ యీ మధ్య పదిహేను రోజులు జమ్ము-కాశ్మీరు రామ్బన్ పర్యటనను ఏర్పాటుచేసింది. దేశీయాంగశాఖ వచ్చే వారాంతంలో ఆగ్రా, మథుర, బృందావన్‌ల సందర్శనకు ఏర్పాట్లు చేస్తోంది.

వివిధ శాఖలలో నియమించిన పంచేమి భాగోద్యోగులు యీ పర్యటనలను నిర్వహిస్తున్నారు.

ప్రధానితో అస్సాం మంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, జూలై 18: నాగజాతి వారి సమస్య పాక్ సరిహద్దు సంఘటనలు, రవాణా పదుపాయాలు, నూనె శుద్ధి కర్మాగారం గురించి అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చామీహా, మరి ముగురు మంత్రులు నేడు ప్రధాని శ్రీ నెహ్రూ, శ్రీ గోవిందవల్లభ పంత్, శ్రీ కృష్ణమీనన్, సర్దార్ స్వరణ్ సింగ్ అను కలుసుకుని చర్చించారు.

చిన్నరకం నూనె శుద్ధి కర్మాగారాన్నే అస్సాంలో నెలకొల్పాలన్న భారతప్రభుత్వ వైఖరిలో మార్పు కన్పించలేదని, ఇందుకు ప్రస్తుత విదేశీ ద్రవ్యపరిస్థితే కారణమనీ తెలిసింది. పెద్దది నెలకొల్పాలన్న అస్సాం అభ్యర్థనను భారతప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించగలదని అస్సాం ప్రతినిధివర్గంలో ఒకరు చెప్పారు. నాగజాతి విద్రోహులకు పాక్ సహాయం బాగా లభ్యమవుతున్నట్లు వీరు ప్రధానికి స్పష్టంచేశారు.

క్రిమినల్ కేసుల కొట్టివేత

ప్రభుత్వానికి హైకోర్టు సూచన

హైదరాబాదు, జూలై 18: ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఇవాళ న్యా॥ సంజీవరావు నాయుడు తీర్పు ఇస్తూ క్రిమినల్ కేసులలో నేరస్థుల విడుదలజరిగినప్పుడు ప్రభుత్వం వారిపై పబ్లిక్ ప్రాసిక్యూటరు అభిప్రాయాన్ని తీసుకోవాలని లేదా హైకోర్టుకుఅప్పీలు చేయాలని అన్నారు.

కృష్ణాజిల్లా సెషన్సు జడి విధించిన శిక్షలపై 24 గురు పెట్టుకున్న అప్పీలును న్యాయమూర్తి కొట్టివేశారు. ఒక దొంగతనం కేసులో సెషన్సు జడ్జి ముద్దాయిలకు సంవత్సరంనుండి రెండు సంవత్సరాలు శిక్ష విధించారు. అయితే క్రింకికోర్టువారిపై హత్యాభియోగమును త్రోసివేసింది.

"పోలీసులు ఏదో శిక్ష పడితే చాలు ననుకున్నటు కనిపిస్తున్నది. క్రిమినల్ నేరాలను ఎక్కువశ్రద్ధగా పరిశీలించటం అవసరం" అని న్యాయమూర్తి అన్నారు.

ఇది కేవలం హత్యానేరమేనని ముద్దాయిలపై హత్యాభియోగం కొట్టివేయటం సెషన్సు జడ్జికి సబబుకాదని విమర్శిస్తూ న్యాయమూర్తి చెప్పారు.

నేరారోపకుల కథనం ఏమన: జూన్ 5, 1956వ బోడిగుంట గ్రామంలో ఒక వర్గానికి చెందినవారు విరోధిముఠాకు చెందిన ఒకరి ఇంటిపై దాడిచేసి, ఇంట్లోని వారిని కొట్టారు. అందులో పారిపోతున్న ఒకరిని పట్టుకొని తీవ్రంగా మోదారు. తత్ఫలితంగా అతను చనిపోయాడు.

మహానదిలో స్నానాలు చేసేవారికి హెచ్చరిక

హైదరాబాదు, జూలై 19: వానలు ప్రారంభమైనందున ఏటేటా కంటే త్వరగా ఈ ఏడు ఉప్పొంగి సాగరం, హిమయత్ సాగరంలోకి నీళ్లు నిండుగా రావచ్చు. అవసరమైనప్పుడు ఆ నీళ్లను మూసీనదిలోకి వదుల్తారు. కనుక మూసీనదిని దాటడం, స్నానాలు చేయడం వంటివి ప్రమాదకరమని ప్రభుత్వం హెచ్చరిక చేస్తోంది.

వాయిదా వ్యాపారం నిషేధం

న్యూఢిల్లీ, జూలై 18: ఖండసరీలో వాయిదా వ్యాపారాన్ని భారతప్రభుత్వం నిషేధించింది. ఇది వెంటనే అమలులోకొస్తుంది.

ఫిలిప్పైన్స్ రాయబారి

న్యూఢిల్లీ, జూలై 18: భారతదేశంలో ఫిలిప్పైన్స్ రాయబారిగా శ్రీ మెల్కిస్‌డెవ్ జె. గంబో స్థానే శ్రీ మానుయల్ అల్జాటీ నియమితులైనారు.

కాంగ్రెసును పటిష్ఠం చేసే కృషి

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 19: ఆగస్టు మొదటివారంలో రాష్ట్ర మంతటా ప్రాథమిక కాంగ్రెసు సభ్యులను చేర్చే కార్యక్రమాన్ని అమలుజరపడం జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్ష కార్యదర్శుల తక్షణ కర్తవ్యమని జిల్లా కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు. రాష్ట్రశాసన మండలి ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను విరివిగా గెలిపించినందుకు జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్ష కార్యదర్శులను శ్రీ రంగారెడ్డి అభినందించారు. ఈ విజయాన్ని బట్టి ప్రజలూ, ప్రజాప్రతినిధులూ కాంగ్రెసును బాగా సమర్థిస్తున్నారని విదితమవుతోందన్నారు. ముఖ్యమంత్రి ఇతర మంత్రులూ 22 జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్ష కార్యదర్శులూ సమావేశానికి వచ్చారు.

ఆగస్టు మొదటివారంలో మంత్రి దగ్గరనుంచి మండల కాంగ్రెసు సభ్యుల దాకా కాంగ్రెసువాదులందరూ వీలైనంతమందిని కాంగ్రెసు సభ్యులుగా చేర్చాలని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు. ఇంకా ఇలా చెప్పారు:

"ఇంతవరకూ కార్యాలయాలను ఏర్పాటుచెయ్యని మండల కాంగ్రెసు సంఘాలు ఆగస్టు 15 లోగా కార్యాలయాలను ఏర్పాటుచెయ్యాలి. జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు తమ తమ జిల్లాలలో విరివిగా పర్యటించి సంస్థలో సభ్యులను చేర్పించి కాంగ్రెసు సంఘాలను ఏర్పాటు చెయ్యాలి. ప్రజల కోరికలను ప్రభుత్వానికి తెలియజేసే అనుసంధానసంఘాలను ఏర్పాటుచేసి, ప్రజల కోరికలు త్వరగా తెర వేరకుండుకుకృషిచెయ్యాలి. జాతీయ జాయావికి డబ్బు వసూలు చెయ్యడం సహకార సంఘాలను ఏర్పాటు చెయ్యడం గ్రామాలలో బాలుర త్రివర్ణకవాతులనీ కనీస కార్యక్రమాన్ని మండల కాంగ్రెసు సభ్యులలో ప్రతి ఒక్కరూ అమలుతీరచాలి. ప్రాథమిక పాఠశాల, మంచినీళ్లబావి ప్రతిగ్రామంలోనూ ఏర్పాటుచేయడం, సమిష్టి కృషి చెయ్యాలి. కాంగ్రెసు సభ్యులు క్రమశిక్షణకు కట్టుబడి వ్యవహరించుతూ, నడవడి, ప్రవర్తనలలోకూడా ఇతరులకు ఆదర్శంగా ఉండేందుకు యత్నించాలి."

నాటకాలకు ప్రత్యేక ప్రదర్శనమందిరాలు

అకాడమీ విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 18: నాటక సమాజాలు మూతిమీద వినియోగించుకోడానికి వీలుగా ప్రత్యేక నాటక ప్రదర్శన మందిరాలను నిర్మించే సంగతిని ఆలోచించవలసినదిగా రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ సంఘాలకు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ విజ్ఞప్తిచేసింది. ఇటువంటి ప్రదర్శన మందిరాలనునిర్మించడానికి ఆర్థికసహాయమేమైనా అవసరమైతే రాష్ట్రప్రభుత్వానికీ, భారతప్రభుత్వానికీ సిఫార్సు చేస్తామనికూడా పురపాలక సంఘాలకు అకాడమీ తెలియజేసింది.

సంగీత మహాసభ, నాట్యసమాజాలు, ఏర్పాటుచేయడం, భరతనాట్యంలో ఉన్నతశిక్షణ, వృద్ధ సంగీతవిద్వాంసుల పాటలను టేప్ రికార్డు చేయించడం, సంగీత నాటక అకాడమీ ఈ యేటి కార్యక్రమంలో ఉన్నవి తన కార్యక్రమాలను అమలు జరిపేందుకు కావలసిన డబ్బు సమకూర్చుకు నేందుకు నాటకాలనూ తిదితర ప్రదర్శనలను ఏర్పాటు చెయ్యాలనికూడా అకాడమీ సంకల్పించింది.

రాష్ట్రంలో కళాకారుల వివరాల సేకరణకు ఇంకా ఇద్దరు సంచాలకులను అకాడమీ నియమించింది; అంటే మొత్తం నలుగురు ఈపని చేస్తున్నారు. సంస్థలను అకాడమీకి అనుబంధంగా చేసుకు నేందుకూ ధనసహాయం మంజూరు చేసేందుకూ కావలసిన నిబంధనలను తయారుచేశారు.

బియ్యపు మిల్లులు

మూసివేతకు ఆలోచన

వాణిజ్య పన్నులశాఖ వైఖరికి నిరసనగా

భీమవరం, జూలై 16: ఆంధ్రప్రదేశ్ బియ్యపు మిల్లుల యజమానుల ప్రత్యేక సమావేశం ఇటీవల జరిగింది. కార్మికుల హాజరుపట్టీ ఆధారంగా వాణిజ్యపన్నుల శాఖ అధికారులు పన్ను విధిస్తున్నందున ఉత్పన్నమయ్యే సమస్యలు చర్చించారు. ఈ విషయంలో వెనుకటి ఆదేశ మంత్రి ఇచ్చిన హామీ అదరణలో ఫలితం చూపనందున నిరాశ వెలిబుచ్చారు. ఈ పరిస్థితిని చర్చించడానికి, అవసరమైతే మిల్లుల మూసివేతతో సహా అన్ని చర్యలు తీసుకోవడం గురించి ఆలోచించడానికి సర్వపక్షీయసమావేశం విజయవాడలో ఏర్పాటు చేశారు.

బియ్యం కొనుగోలు

బీమవరంలో పరిస్థితి

భీమవరం, జూలై 17: బియ్యపుమిల్లు యజమానులు, ఉత్పత్తిదారులు, సమావేశమై రవాణా, మార్కెట్, పరిస్థితులు చర్చించారు. డెల్టాజిల్లాలనుంచి ఇప్పటికే కేంద్రప్రభుత్వం, పత్రికలు, సుమారు 5 లక్షల టన్నుల బియ్యం కోరినట్లు వ్యాగన్లలేక రోడ్డు, కాలువ, మార్గాలద్వారా ఇంకా చాలా సరుకు రవాణా అయింది. వ్యాగన్లు సరఫరా సరిగాలేక ముద్రాసు, కేరళ, ఆంధ్రలో కొన్ని జిల్లాలలోను అప్పుడే బియ్యం కొరత ఏర్పడింది. ఇక బియ్యం కొనుగోళ్లను కేంద్రప్రభుత్వం ఆపాలని కలుపురు అభిప్రాయపడుతున్నారు.

బీహారుకు 25 వేల టన్నుల బియ్యం

పాట్నా, జూలై 18: లాభ నష్టాలు చూసుకోకుండా 25 వేల టన్నుల బియ్యం బీహారుకు సంపదలనిచ్చిగా ఒరిస్సాకు కేంద్ర ఆహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ఒక విజ్ఞప్తిచేశారని తెలిసింది. కేంద్రప్రభుత్వం ఇదివరకు 10 వేల టన్నులు కేటాయించింది.

నేడే చూడండి!
జలరుహా వారి
రాజనందిని
దర్శకత్వము- వేదాంతం రాఘవయ్య
శ్రీ నేషనల్ అర్టు పిక్చర్స్ వారి కానుక...
FLASH NEWS

నేడే శత దినోత్సవం గుంటూరు - శ్రీ లక్ష్మీలో
బి. ఏ. యస్. ప్రొడక్షన్స్
చెంచులక్ష్మి
నటీనటులు: నాగేశ్వరరావు, కేలంగి, అంజలి, రంగారావు, మాస్టరు బాబ్జీ, సంధ్య
నిర్మాత, దర్శకుడు బి. ఏ. సుబ్బారావు.
శ్రీ ఎం. ఏ. హలీమ్, ఐ. ఏ. ఎస్. జిల్లాకలెక్టరు గారు అధ్యక్షత వహింతురు.
విజయవాడ - శ్రీ మారుతీలో
నటీనటులు: నాగేశ్వరరావు, అంజలి, రంగారావు, కేలంగి, మాస్టర్ బాబ్జీ, సంధ్య.
నిర్మాత, దర్శకుడు బి. ఏ. సుబ్బారావు
మొదలగువారు పాల్గొందురు.
రేపే
—పవయిగ
CHARI

అనాసిన్
తలనొప్పులు, జలుబులు, జ్వరం, పొట్ల నొప్పుల నుండి
శీఘ్ర విముక్తిని గలిగించును
ఎందుచేతననగా దానిలో
నాలుగు మందులున్నవి
Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.
WILL NOT UPSET THE STOMACH
ANACIN TABLETS
KL 42

గోద్రెజ్
లంగర్ గుర్తు
కొరకు
నవ్-తాళ్
కొత్త ఇత్తడి కప్ప తాళము
అన్నిరకముల శ్రేష్ఠమైన తాళములను నిర్మించుటలో 60 ఏళ్లకు మించిన అనుభవ సిద్ధమైన పరిజ్ఞానంగా నిర్మించబడినట్టి కచ్చితమైన మరల కూర్పుతోనున్న, అలిష్టమైన పొగనగు గోద్రెజ్ నవ్-తాళ్ కప్ప తాళమును దానిర్వంత చెవి మాత్రమే తెరచును.
★ ఇత్తడి లివర్‌లు మరియు కప్ప
★ ద్విగుణంగా బలపర్చబడిన నిర్మాణము
★ ఆపదము కాని-అచ్చంగా యంత్రముతో వెక్కబడిన పెంపు కీలు
★ అడ్మియమ్ ప్లేటెడ్ తుప్పునిరోధక కొండి
Godrej Reg. NAV-TAL 7 Levers
7 లివర్‌లు
సైజు: 2½"
రు. 8. 50 నయా పైసలు మాత్రమే
రవణ ఇంజనీరింగుతో మార్గదర్శకులు
గోద్రెజ్ పా రూములందున్ను స్టాకిస్టులు, హార్డ్‌వేర్ స్టోర్సులయందున్ను దొరుకును...

TVS-SR 179 (Rev)
ప్రయాణ సౌకర్యాలు, సౌఖ్యాలు, ఇతర వివరాలు గల పవిత్ర పుస్తకం కొనాలని ప్రార్థించండి:
సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్, మదురై

పార్సలును బిడ్డలవలె
కొగలించుకొని తీసుకొనిపోదుము
మీ పొత్త లారీ అయినా సరే, మీ పార్సెల్లను మోసుకుపోగలదు. కాని, టి. వి. ఎస్. వారికి మరకతంగా నియమితశేళకు నిష్కర్షగా చేరవేస్తాయి.
పార్సెల్లను ఎత్తివేయడంలో ప్రత్యేక శిక్షణ పొంది అరిశేవిన మా 2750 మంది ఉద్యోగులూ, మీ సామానును ఉంచడానికి అనువై, 201 కేంద్రాలలో గల మా చేరవేయుశాలలూ, మీ పార్సెల్లను నియమితశేళకు సరిగా, మరకతంగా చేరవేయడానికి, నిలాపదార్థకు అప్పచెప్పుడానికి కలిగివుండడానికి హామీపడ్డాయి.
మీ పార్సెల్లను విజంగా దూకి భారతంలో ఏ మూలకైనా తక్కువ పట్టుకైనా మీద కంపవద్దు. అతి వేగవంతమైన, అత్యాధునిక పైపైనగల 100కి పైబడ్డ టి. వి. ఎస్. వాహనాలు త్రిక్ కోసం 15,000 పైబడ్డ ప్రయాణం చేస్తున్నాయి.
టి. వి. ఎస్. వాహనాలు పైంచేవిలు ప్రకారం పడుతాయి. అందువల్లనే మీ పార్సెల్లు చేరవలసిన చోటికి సమయం చేయుడా ఉనే విషయం మీద ముందుగానే తెలుసుకోగలగుతారు.
టి. వి. ఎస్. సదరన్ రోడ్‌వేస్ మీ పార్సెల్లను మరకతంగా, సకాలంలో హామీగా చేర్చగల మోటార్ వాహన పారవాణా.
TVS

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 ThambuChetty St., Madras-1. Editor S. Sambha Prasad.